
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 15, మార్చి 2024 16 పేజీలు







# వేటు పడింది



ఈవో రామకృష్ణరావు



- ఈవో రామకృష్ణరావు బదిలీ
- నూతన ఈవోగా భాస్కర్‌రావు
- యాదాద్రి ప్రోటోకాల్ వివాదం

**యాదాద్రి, మార్చి14, ప్రభాతవార్త:** యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహా స్వామి ఆలయ ఇంచార్జ్ ఈవో రామకృష్ణరావుపై బదిలీ వేటు పడింది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు వెలువడ్డాయి.

2లో...



## ప్రజల ఆకాంక్షతోనే
# రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం

- 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ
- 70 రోజుల్లోనే రూ.500 గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- బెట్టెతండలో రూ.33.83 కోట్లతో ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన

**పాలకవీడు, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రజలు ప్రభుత్వ మార్పు ఆకాంక్షతోనే ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు అన్నారు. గురువారం సాయంత్రం పాలకీడు మండలం బెట్టెతండాలో రూ. 33.83 కోట్లతో చేపట్టనున్న ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ శంకుస్థాపన చేసిన అనంతరం నిర్వహించిన సమావేశంలో మం త్రులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ప్రేమ, ఆప్యాయతతో కోరుకున్న ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందని, ఈ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమన్నారు. మారుమూల బెట్టెతండా గ్రామానికి శాసనసభ స్పీకర్, మంత్రులు రావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. గత గడిచిన 10 సంవత్సరాల ప్రభుత్వంలో ప్రజల కోరికలు, బాధలు అప్పటి పెద్దలు వినలేదని విమర్శించారు.

2వ పేజీలో...



## 10 పరీక్షల నిర్వహణకు
# ఏర్పాట్లు

- ఈ నెల 18న పరీక్షలు ప్రారంభం
- వెబ్‌సైట్‌లో హాల్‌టిక్కెట్లు
- పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు
- జిల్లాలో 67 పరీక్షా కేంద్రాలు
- హాజరు కానున్న 12,133 మంది విద్యార్థులు

**ప్రభాతవార్త, సూర్యాపేట :** 10వ తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఇప్పటికే ప్రిఫైనల్ పరీక్షలు పూర్తి గావించారు. ఈ నెల 11న ప్రీఫైనల్ పరీక్షలు పూర్తి చేసి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేశారు. సూర్యాపేట జిల్లాలో 67 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఏప్రిల్ 02 వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ సారి కూడా రోజుకో పరీక్ష చొప్పున పరీక్షలు నిర్వహించనున్నారు. భౌతిక శ్త్రా సం, జీవశాస్త్రం పరీక్షలు వేరువేరుగా రెండు రోజులు నిర్వహించనున్నారు. ఈ మేరకు పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా త్రాగునీరు విద్యుత్ సౌకర్యం కల్పించారు. వైద్యసిబ్బందిని కూడా అందుబాటులో ఉంచనున్నారు. ఎండలు పెరిగిన నేపథ్యంలో విద్యార్థులు అస్వస్థతకు గురి కాకుండా చర్యలు తీసుకున్నారు.

2వ పేజీలో...

## రైతులకు రైతే మార్గదర్శకం



- ఆదర్శ రైతులకు త్వరలో మోక్షం
- దివంగత మాజీ సీఎం డా.వై.ఎస్ ప్రవేశపెట్టిన బృహత్తర కార్యం
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్వీర్యం
- పునఃప్రారంభించేందుకు ప్రభుత్వం కసరత్తులు
- రైతులలో నూతనోత్సాహం

16లో..

## ఛీఫ్ ఇంజనీర్ ఆదేశాలు
# బేఖాతర్

- చేతులెత్తేసిన క్షేత్రస్థాయి అధికారులు
- నీటి కోసం జలయుద్ధాలు
- గుడ్లప్పగించి చూస్తున్న అధికార యంత్రాంగం
- రిజర్వాయర్ నీళ్ళు .. మళ్ళీ దారి మళ్ళింపులే



**భువనగిరి ప్రభాతవార్త :** ఛీఫ్ ఇంజనీర్ అధికారుల ఆదేశాలను బేఖాతర్ చేయడమే కాకుండా స్థానిక ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం పుణ్యమా అంటూ రెండు జిల్లాల పరిధిలోని రైతులు ముష్టి యుద్ధాలకు దిగాల్సిన వాతావరణం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే .. నవాబుపేట రిజర్వాయర్‌లో సాగునీటి జలాశయాలను నింపి గుండాల, లింగాలఘనపురం, దేవరప్పుల మండలాలకు సాగునీటిని విడుదల చేయాలని వరంగల్ దేవదుల ప్రాజెక్టు ఛీఫ్ ఇంజనీర్ రమేష్ గత నెల 27న క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఛీఫ్ ఇంజనీర్ ఆదేశాలను భేఖాతర్ చేయడమే కాకుండా స్థానిక ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో ప్రాజెక్టు నుంచి విడుదల అయిన తాగునీరు నవాబుపేట రిజర్వాయర్‌లోకి సాగునీరు చేరకముందే

వివరాలు 2 పేజీలో...

## 10 పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

సూర్యాపేట జిల్లాలోని 67 పరీక్ష కేంద్రాల్లో 12,133 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. హాల్ టిక్కెట్లను ఆయా పాఠశాలలకు పంపడంతో పాటు వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంచారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిఘాలో పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రశ్నాపత్రాలను కూడా సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఓపెన్ చేయనున్నారు. ఇప్పటికే సెట్ 01, సెట్ 02 ప్రశ్నాపత్రాల బండిల్స్ ఆయా పరీక్ష కేంద్రాల పరిధిలోని పోలీసు స్టేషన్‌లకు చేరాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలను నిర్వహిస్తారు. సూర్యాపేట జిల్లాలో 150 ప్రైవేటు, 9 మోడల్ స్కూల్స్, 23 కేజీబీవీలు, 230 ఉన్నత పాఠశాలలు, మైనార్టీ సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, గురుకుల పాఠశాలలు కూడా ఉన్నాయి. గంట ముందుగానే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుంది. ఛీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్‌లు, ఇన్విజిలేటర్‌ల నియామకం పూర్తి అయ్యింది. వారికి శిక్షణ కూడా ఇచ్చారు. పరీక్షలకు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్, ఎస్పీ, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు జారీ చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్‌లను నియమించారు. జిల్లాలో 4 ఫ్లాయింగ్ స్క్వాడ్ బృందాలు, నాలుగు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, నలుగురు రూట్ ఆఫీసర్‌లను నియమించారు. వీరు పరీక్షా కేంద్రాలను నిరంతరం తనిఖీ చేస్తూ పరీక్షల పకడ్బందీ నిర్వహణకు చర్యలు తీసుకోనున్నారు. మాస్ కాపియింగ్ జరగకుండా కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించనున్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునేందుకు ఆర్టీసీ అధికారులు పల్లెవెలుగు బస్సులను కూడా నడపనున్నారు. పరీక్ష ఉదయం 9.30 నిమిషాలకు ప్రారంభం అవుతుంది. ఒక్కనిమిషం నిబంధన లేదు. పరీక్ష ప్రారంభ సమయం అనంతరం 5 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ విద్యాసంవత్సరంలో నవంబర్ నుంచి 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. పాఠశాల ప్రారంభ సమయానికి గంట ముందు పాఠశాల సమయం ముగిసిన అనంతరం మరో గంట ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేశారు. ఎలాంటి ఒత్తిడిలకు భయాందోళనకు గురికాకుండా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. ప్రత్యేక తరగతుల సమయంలో సాయంత్రం వేళల్లో అల్పాహారం కూడా అందజేశారు. సిలబస్‌లను సకాలంలో పూర్తి గావించి రివిజన్ చేసి ప్రీఫైనల్ తదితర పరీక్షలను నిర్వహించి మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఒకవైపు విద్యాశాఖ అధికారులు, మరోవైపు ఉపాధ్యాయులు ఎంతగానో కృషి చేస్తున్నారు. ఇంటర్ మీడియట్ వార్షిక పరీక్షలు గురువారంతో ముగిసాయి. ఫిబ్రవరి 28న ప్రారంభం అయిన పరీక్షలు గురువారంతో ముగియడంతో విద్యార్థులు ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకుంటూ ఇంటి ముఖం పట్టారు. నేడు ... రేపు .. ఇంటర్ వృత్తివిద్యాకోర్సుల పరీక్షలు జరగనున్నాయి. ఈ నెల 18 నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 8 నుంచి 1 నుంచి 9వ తరగతి వరకు వార్షిక పరీక్షలు జరుగుతున్నాయి. ఏప్రిల్ 23 ఈ విద్యాసంవత్సరానికి పాఠశాలలకు చివరి దినం. ఏది ఏమైనప్పటికి 10వ తరగతి వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.

## ప్రజల ఆకాంక్షతోనే రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం

మొదటి పేజీ తరువాయి



ప్రజా పాలన ద్వారా ప్రజల మనసులోని కోరికలు క్రోడీకరించి ఆరు గ్యారంటీల పథకంతో పరిష్కారమవుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఆరు గ్యారంటీల పథకంలో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్ సౌకర్యం, రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ, 70 రోజులలోనే రూ.500లకే గ్యాస్, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ అందించామని, భద్రాచలంలోని రామచంద్రుని సన్నిధిలో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించామన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గానికి మొదటి విడతగా 3,500ల ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతాయని, ప్రతి సంవత్సరం ప్రతి గ్రామానికి అవసరమైన గృహాలను మంజూరు చేస్తామన్నారు. పాలకీడు మండలానికి అదనంగా 1000 గృహాలు మంజూరు చేయాలని, బెట్టెతండా మాజీ సర్పంచ్ మాలోతు మోతీలాల్ కోరగా బెట్టెతండా, పాద్యతండా, సజ్జాపురం గ్రామాలలో అర్హులైన వారందరికీ గృహాలు మంజూరు చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల వలె మిర్యాలగూడ నియోజవరాన్ని కూడా అభివృద్ధి చేయాలని నా తమ్ముడు, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కోరినట్లు ఉత్తమ్ పేర్కొన్నారు. సమయాభావం వలన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ గిరిజన భాషలో అభివాదం చేసి ప్రసంగాన్ని ముగించారు. మొదట హెలిపాడ్‌నుండి సభాస్థలి వద్దకు స్పీకర్‌ను, మంత్రులను ఘన స్వాగతం పలికి జెసిబితో గజమాల వేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జ దీపిక యుగంధర్, నీటిపారుదల శాఖ సీఈ ప్రసాదరావు, పాలకీడు జడ్పీటిసి మాలోతు బుజ్జి మోతీలాల్, ఎంపిపి భూక్య గోపాల్, జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, పాలకీడు, నేరేడుచర్ల మండలపార్టీ అధ్యక్షులు సుబ్బారావు, కొణతం చిన వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కౌన్సిలర్ రణపంగ నాగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లంకొండ నరిసింహారావు, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, సాముల శివారెడ్డి, సుందరి నాగేశ్వరరావు, కొణిజేటి జ్యోతిబాబు, పెండెం శ్రీనివాస్, చిత్తనూరి సత్యనారాయణ, పాల్వాయి కృష్ణమూర్తి, చింతమళ్ల సైదులు, తాళ్ల సురేష్‌రెడ్డి, పొలిశెట్టి వినయ్ తదితరులు పాల్గొన్నారు.





## వేటు పడింది

మొదటి పేజీ తరువాయి



నూతన ఈవోగా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

ఈ నెల 11వ తేదిన యాదాద్రి ఆలయాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డితో పాటు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సందర్శించారు. ప్రభుత్వ అధికార పర్యటన నేపథ్యంలో దేవదాయశాఖ చేసిన ఏర్పాట్లలో ప్రోటోకాల్ వివాదానికి దారితీసింది. ఉపముఖ్యమంత్రికి ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిందని ప్రచారం జరిగిన తరుణంలో ముఖ్యమంత్రితో పాటు వరుస క్రమంలో సమానంగా పీటలు ఏర్పాటు చేసినప్పటికి భట్టి విక్రమార్క కూర్చోవడానికి ఆ సమయంలో కొంత వివాదానికి దారి తీసింది. ప్రక్కనే ఉన్న చిన్న స్టూలు ఏర్పాటు చేయడంతో దాని మీద కూర్చున్న భట్టి దేవస్థానం అధికారులు ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న విషయం తెలిసిందే. దీనిపై భట్టి చిన్న పీట మీద ఏరాట్లు చేయడంతో తనకు అవమానం జరిగిందని ప్రచార మాధ్యమాల్లో ప్రసారాలు చేశారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం దేవదాయ శాఖ అధికారుల సమన్వయం లోపించిందని భావించిన నేపథ్యంలో విచారణ అనంతరం ప్రస్తుతం ఇంచార్జీ ఈవో విధులు నిర్వహిస్తున్న రామకృష్ణారావును అక్కడి నుంచి బదిలీ చేశారు. ప్రోటోకాల్ నిర్లక్ష్యం చేశాడని అభియోగంపై దేవదాయ,ధర్మదాయ శాఖ అధికారులు ఇంచార్జీ ఈవో విధుల నుంచి తప్పించారు. ఇది ఇలా ఉండగా శ్రీలక్ష్మినరసింహాస్వామి ఆలయానికి నూతన ఈవోగా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావును నియమించింది.

## ఛీఫ్ ఇంజనీర్ ఆదేశాలు బేఖాతర్

మొదటి పేజీ తరువాయి

పాలకుర్తి నియోజకవర్గం పరిధిలోని కొంతమంది వ్యక్తులు దౌర్జన్యంగా కెనాల్‌కు గండి కొట్టి స్టేషన్‌ఘన్‌పూర్ మండలం బోయినగూడెంగ్రామశివారులో 4ఎల్ కాలువ వద్ద ఏర్పాటు చేసిన రెగ్యులేటర్ వద్ద గండి పెట్టారు. ఫలితంగా రిజర్వాయర్‌కు రావాల్సిన జలాశయాలు మొత్తం పాలకుర్తి నియోజకవర్గంకు వెళ్తుండడంతో రిజర్వాయర్ కింద ఉన్న గుండాల, లింగాలఘనపురం, దేవరప్పుల మండలాల వ్యవసాయ రైతాంగం సాగునీటి కోసం ఆశలు పెంచుకున్న అన్నదాతల ఆశలు అడియాశలు గానే మిగిలిపోయాయి. చేతికి అందివచ్చిన పంటలు కళ్ళెదుటనే బీటలు వారి ఎండిపోయి అన్నదాతలు గుండెలు బాధుకుంటున్న కనికరం చూపాల్సిన అధికారులే నిర్లక్ష్య దోరణి అవలంభిస్తుండడంతో రెండు జిల్లాల పరిధిలోని రైతులు సాగునీటి కోసం యుద్దాలు చేసుకోవాల్సిన దుస్థితి ప్రస్తుతం బోయినగూడెం వద్ద నెలకొంది. సాక్షాత్తు ఇరిగేషన్ ఛీఫ్ ఇంజనీరే క్షేత్రస్థాయిలో పర్యటించి కింది స్థాయి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన అవేమీ తమకు పట్టవన్న చందంగా వ్యవహరిస్తుండడంతో రైతుల మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం చోటుచేసుకోవడమే కాకుండా బాహబాహీ వాతావరణం, భౌతికంగా దాడిచేసుకునే వాతావరణం తలెత్తింది. జలాశయం రిజర్వాయర్ జనగామ జిల్లాలో నిర్మించగా ఆయకట్టుకు పూర్తిగా యాదాద్రి జిల్లాలోని గుండాల మండలంలో ఉంది. ప్రతి ఏటా నీటి విడుదల చేసే సందర్భంలో గుండాల, పాలకుర్తి నియోజకవర్గం పరిధిలోని రైతుల మధ్య ముష్టి యుద్దాలు జరుగుతున్నా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాల్సిన ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం దాటవేసే దోరణి అవలంభిస్తుండడంతో సమస్య రోజు రోజుకు జటిలం అవుతుందే తప్ప పరిష్కారానికి నోచుకోవడం లేదు. బోయినగూడెం గ్రామశివారులో ఏర్పాటు చేసిన పోరెళ్ళ కాలువ వద్ద నిర్మించిన రెగ్యులెట్ల గేట్లకు తలుపులు బిగించాల్సిన అధికారులు ఏండ్లు గడిచిపోతున్న బిగించకపోతున్న నిర్వహణ తీరు పట్లనే ఈ సాగునీటి యుద్దాలు తలెత్తుతున్నాయి. ఛీఫ్ ఇంజనీర్ ఆదేశాలు, స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలను బేఖాతర్ చేస్తూ నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్న ఇరిగేషన్ శాఖ అధికారులపై ఉన్నత అధికారులు కొరడా జులుపిస్తే ఇటువంటి సాగునీటి యుద్దాల వాతావరణం భవిష్యత్తులో తలెత్తబోవని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సాగునీటి కోసం అరిగోసలు పడుతున్న అన్నదాతల సమస్యలను ఏ మేరకు పరిష్కార మార్గం చూపుతారో వేచి చూడాల్సిందే.

## బిజెపి గెలుపు ఖాయం

బూర నర్సయ్య గౌడ్

**చండూరు, 14మార్చి, ప్రభాతవార్త:** ఈ సారి కేంద్రంలో 400 సీట్లతో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని, మోడి విజయం తథ్యం అని బిజెపి ఎంపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం చండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమలుకాని హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు అమలు కావని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు అభ్యర్థులు కరువయ్యారని, భువనగిరిలో ఎంపి అభ్యర్థిగా తన గెలుపు ఖాయం అని జోస్యం చెప్పారు. గతంలో భువనగిరి పార్లమెంటు పరిధిలో ఎంపిలు ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని, తన హయాంలోనే తాగునీరు, రహదారులు, విద్యుత్ తదితర అనేక సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. గ్రామాలలో కార్యకర్తలు ప్రతి రోజు బిజెపి అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన బిజెపి చండూరు మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, చండూరు మున్సిపాలిటీ పట్టణాధ్యక్షులు పందుల సత్యం గౌడ్‌లను జిల్లా అధ్యక్షులు డాక్టర్ వర్షిత్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరి వీరారెడ్డి, ఏరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, కర్నాటి ధనుంజయ, దాసరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం, మాజి మండలాధ్యక్షులు కాసాల జనార్ధన్‌రెడ్డి, రావిరాల శ్రీను, సోషల్ మీడియా కన్వీనర్ మాదగోని నాగార్జున, సీనియర్ నాయకులు సముద్రాల వెంకన్న, మండల కార్యదర్శులు పడసబోయిన శ్రీను, మాదగోని వెంకన్న, నల్ల శ్రీను, నాయకులు జెట్టి యాదయ్య, బరిగెల లింగస్వామి, సిలువేరు శంకర్, నలపరాజు యాదగిరి, కట్కూరి రామలింగం, గుండెల యాదగిరి, దాసరి శంకర్, నారపాక రాజేందర్, మహేందర్, ఉపేందర్, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షనతో కూడిన జీవితం కొనసాగడానికి క్యాంపులు దోహదం

: ఎస్ఐ రమేష్

*బీబీనగర్, మార్చి 14 ప్రభాతవార్త*

తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక శిక్షణ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ కోసం లక్ష్మీదేవిగూడెం, రాఘవాపురం గ్రామాల్లో మూడో రోజు గురువారం హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎస్ఐ రమేష్ పాల్గొన్నారు. మొక్కలునాటి ఆయన మాట్లాడుతూ తాను కూడా విద్యార్థి దశలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌గా పని చేశానన్నారు. స్పెషల్ క్యాంపులు చేశామని, స్పెషల్ క్యాంపులకు వెళ్లామని, క్రమశిక్షణతో కూడిన జీవితం గడపడానికి ఇలాంటి క్యాంపులు ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులకు శారీరక బలంతో పాటు మానసిక బలం కూడా ఎంతో అవసరం అన్నారు. జీవితంలో ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యం పెట్టుకుని దాని సాధన కోసం పాటుపడాలన్నారు. అనతంరం వారు రెండు గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఐ ప్రోత్సాహకర మాటలతో విద్యార్థినీల్లో నూతన ఉత్తేజాన్ని నింపాయని కో-ఆర్డినేటర్స్ వాలంటీర్స్ అన్నారు. తమ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రావడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని టీం ప్రతినిధులు




తెలిపారు. అనంతరం వారు రెండు గ్రామాలోల మొక్కలను నాటారు. సేవా కార్యక్రమాన్ని చేపట్టిన కళాశాల ప్రిన్సిపల్ ఆర్.పాండురంగ శర్మ, ప్రొగ్రాం నిర్వాహఖులు డా॥విజయలక్ష్మి, స్రవంతి, ప్రతిభ, సంతోష్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు తదితరులున్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని సాధించుకోవాలిః సీఐ జనార్ధన్‌గౌడ్

*హాలియా, ప్రభాతవార్త. మార్చి 14ః*



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దెశించుకొని సాధించాలని హాలియా సీఐ జనార్ధన్‌గౌడ్ అన్నారు. గురువారం హాలియాలోని జెడ్‌పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో హాలియా ఎస్.ఐ. సతీష్‌రెడ్డి సహాకారంతో 108 మంది పదవి తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 10వ తరగతి అనుననతి జీవితంలో మొదటి మెట్టు లాంటిందని దీనిని విజయవంతంగా పూర్తి చేసినట్లైతే జీవితంలో మంచి విజయాలు సాధించవచ్చునన్నారు. అదే విధంగా విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, శ్రీనివాస్, పద్మావతి, అరవింద్, రాజా, అక్కయ్యబాబు, ప్రశాంత్, హరీష్, జ్యోతిలక్ష్మి, అస్మా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దాగియున్న నైపుణ్యాన్ని ప్రపంచానికి తెలియజేయాలి : జెడ్పీటిసి గోళి

*బీబీనగర్, మార్చి 14 ప్రభాతవార్త*



బీబీనగర్ మండల కేంద్రంలోని హారిక ఉన్నత పాఠశాలలో గురువారం సైన్స్ ఫెయిర్, అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటిసి, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ స్థాయి చైర్మన్ గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, మాజీ సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస గుప్తాలు పాల్గొని ప్రారంభించారు. విద్యార్థుల్లో దాగియున్న ప్రతిభను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ బ్యాంకు మేనేజర్ ఆర్.కావ్య, క్యాషి యర్ డి.శ్రీనిజ, జి.శశికళ, ప్రపంచ పర్వతారోహిణి కుమారి అన్విత రెడ్డి, వార్డు సభ్యులు ఎన్.లతా, పాఠశాల కరస్పాండెంట్ ఈదర అనురాధ శ్రీనివాస్‌రెడ్డి, ఎన్.వసంత హైమావతి, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా ఉపాధ్యాయురాలను ఘనంగా సత్కరించారు.

# ఎమ్మెల్సీ అలుగుబెల్లిని కలిసిన బాలచందర్

*బీబీనగర్, మార్చి 14 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం బట్టుగూడెం ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, బోధన పరమైన ఉపాధ్యాయ సమస్యలను పరిష్క రించాలని కోరుతూ మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు గోరుగంటి బాల చందర్ గురువారం ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డిని కలిసి విన్నవించారు. చిన్నరావుపల్లిలో యువజన సంఘం భవనంకు నిధులు మంజూరుకు సహకరించాలని కోరారు.



# లెప్రసీ కాలనీలో వెలిసిన అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలి

: ఎంపిటిసి నరేందర్‌రెడ్డి



**బీబీనగర్, మార్చి 14 ప్రభాతవార్త;** బీబీనగర్ మండల కేంద్రంలోని లెప్రసీ కాలనీలో గత ప్రభుత్వం కుష్టు రోగుల కోసం రెండు ఎకరాల భూమిని కేటాయించి దాదాపు మూడు కుటుంబాలకు ఇండ్లు నిర్మించింది. కుష్టు వ్యాధి కుటుంబాలనికి చెందిన ఎల్లమ్మ అనే మహిళ తనకు తెలిసిన బంధువులకు, ఇతర కుటుంబాలకు వారికి ఇంటి స్థలం ఇప్పిస్తామని చెప్పి ఒక్కొక్కరి దగ్గర రూ.లక్షలు తీసుకుని 20 ఇండ్లు అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో గరురువారం స్థానిక ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి అధికారులతో కలిసి లెప్రసీ కాలనీలో పర్యటించారు. అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, నాయకులు లోకదాస్ ఉప్పలయ్య, గోళి నర్సి రెడ్డి తదితరులున్నారు.

# పరీక్షలంటే అందోళన చెందవద్దు

*హాలియా, ప్రభాతవార్త. మార్చి 14ః*




పదవ తరగతి విద్యార్థి జీవితంలో తొలిమెట్టని, విద్యార్థులు నిర్భయంగా అందోళన లేకుండా అత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని అనుముల మండలం చింతగూడెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బిరెడ్డి వేమారెడ్డి అన్నారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగినప్పుడు జీవితంలో తప్పక ఉన్నతత స్థానానికి చేరుకుంటారన్నారు. అదే విధంగా పదవ తరగతి విద్యార్థులకు కావాల్సిన పరీక్షసామాగ్రిని పంపిణీ చేసిన పాఠశాల పూర్వ విద్యార్థివట్టికోట హరీష్, రెండు నెలల పాటు అల్పాహారం అందించిన కూరాకుల లింగయ్యలను సన్మానించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గడ్డం శ్యాంప్రసాద్, యం.డి. పాషా, పురం వెంకటయ్య, సాగర్ల సత్తయ్య, పేర్ల వెంకటేశ్వర్లు, దూసరి మధు, శ్రీనివాస్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండ పర్యాటక అభివృద్ధికి నిధులు మంజూరు చేయించాలి

**సంస్థాన్‌నారాయణపురం,మార్చి14ప్రభాతవార్త** సంస్థాన్ నారాయణపురం లోని రాచకొండ పర్యాటక అభివృద్ధి కోసం సైతం కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరుతూ రాచప్ప సమితి ప్రధాన సలహాదారులు కడారు అంజిరెడ్డి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్‌కు విన్నవించారు. భువనగిరి ఖిల్లాకు నిధులు మంజూరు చేసిన తరహాలోనే రాచకొండ పర్యాటక అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసేలా తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# వరి పంటల పరిశీలన

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 14 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం వావిళ్లపల్లి, జనగాం గ్రామాల్లో గురువారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి అనురాధ ఆకస్మికంగా పర్యటించారు. పలు రికార్డులను పరిశీలించారు. వావిళ్లపల్లి క్లస్టర్ పరిధిలోని రాధానగర్, పొర్లగడ్డ, మర్రిబావితండాల్లో వరి పంటలను పరిశీలించారు. చాలా మంది రైతులు సాగు చేసిన పంటలు భూగర్భ జలాలు పూర్తిగా పడిపోవడంతో ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చశ్రారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు నవీన్, అరుణ, మాజీ సర్పంచు మోమతో పాటు పలురువు రైతులు తదితరులున్నారు.

# పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన

*నాగార్జునసాగర్, మార్చి 14, ప్రభాతవార్త:*

పర్యావరణ విద్యార్థులకు అవగాహన కల్పించడం కొరకు నేచర్ క్యాంపుకు దోహదపడుతాయని జిల్లా సైన్స్ అధికారి అన్నారు. గురువారం యూత్ హాస్టల్ క్యాంపు ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని అవగాహన అవసరం అని విద్యార్థులు కేవలం పాఠ్య పుస్తకాలకు పరిమితం కారాదని మన చుట్టూ ఉన్న పరిసరాలను అవగతం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సెక్షన్ అధికారి రమేష్, కుర్మారెడ్డి లింగయ్య, జయరాం, వెంకటరాజు పాల్గొన్నారు.




# మంత్రి కోమటిరెడ్డిని కలిసిన మాజీ సీఎల్‌పీ నేత జానా, ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి



*హాలియా, ప్రభాతవార్త. మార్చి 14ః*

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డినిమాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి, కాంగ్రెస్ నల్లగొడ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిలు గురువారం కోమటిరెడ్డినివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పలు రాజకీయ విషయాలపై చర్చించి, ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని చర్చించారు. వారి వెంట డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*నడిగూడెం,మార్చి14, ప్రభాతవార్త :*

ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న అన్నారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలకు సంబంధించిన వివిధ రకాల క్యాన్సర్‌లు, పౌష్టికాహార లోపం, హార్మోన్‌లలో మార్పులు, మానసిక ఆరోగ్యం, అసంక్రమిత వ్యాధులు, తదితర వ్యాధులపై అవగాహన కల్పించారు. నూతన ప్రభుత్వంలో వారంలో



రెండు రోజులు ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్య క్రమంలో పల్లెదవాఖనా డా.హరినాథ్, ప్రసన్న, వైద్యసిబ్బంది రత్నమేరీ, శైలజ, మహేష్, కళావతి, సురేంద్ర, విజయ్, కృష్ణమూర్తి, శ్రీదేవి, విజయ, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.




# త్రాగునీటి సమస్య పరిష్కారానికి బోర్ల నిర్మాణం

*నడిగూడెం, మార్చి14, ప్రభాతవార్త:*



మండలంలోని పలు గ్రామాల్లో త్రాగునీటి సమస్య పరిష్కారానికి గురువారం మంచినీటి బోర్ల నిర్మాణం చేపట్టారు. కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి రూ.25లక్షలు మంజూరు చేయడంతో బోర్ల నిర్మాణం చేపట్టినట్లు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బడేటి వెంకటేశ్వర్లు యాదవ్ తెలిపారు. తెల్లబెల్లి ఎక్లాస్కాన్‌పేట, శ్రీరంగాపురం, బృందావనపురం, కరివిరాల, వెంకటరామాపురం, గ్రామాలలో బోర్లు, పైపులైన్‌ల నిర్మాణం చేపట్టారు. వర్షాభావ పరిస్థితులతో భూగర్భనీటిమట్టం అడుగంటడంతో ఈ వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యగా బోర్ల నిర్మాణం చేపట్టారు. రెండు మూడు రోజుల్లో పనులు పూర్తి గావించి నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటామని వెంకటేశ్వర్లు యాదవ్ తెలిపారు. ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటూ ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్‌లు పంపిణీ

*నడిగూడెం, మార్చి14, ప్రభాతవార్త:*



మండలంలోని రామాపురం గ్రామంలో ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు త్రిపురవరం గ్రామానికి చెందిన రంగాచార్యుల జ్ఞాపకార్థం ఆయన కుమారులు శ్రీనివాస్, నాగేందర్, పరీక్ష ప్యాడ్‌లను విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రామదాసు మాట్లాడుతూ .. విద్యార్థులు మంచిగా చదువుకుని 10వ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించాలన్నారు. ఈ నెల 18 నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నందున పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ధరఖాస్తులను గ్రామపంచాయతీలలో స్వీకరించాలి

*నడిగూడెం, మార్చి14, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 200ల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ పథకంలో పేర్లు లేని లబ్ధిదారులు ఎంపిడీవో కార్యాలయం చుట్టూ తిరగకుండా గ్రామపంచాయతీల వద్దనే ధరఖాస్తులను కార్యదర్శులు స్వీకరించాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్ కోరారు. ప్రభుత్వ అధికారులు ఎంపిడీవో కార్యాలయం వద్దనే ధరఖాస్తులను స్వీకరిస్తుండడంతో అర్హులు తమ పనులను మానుకొని గ్రామాల నుంచి మండల కేంద్రానికి రావాల్సి వస్తుందని దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామపంచాయతీల వద్దనే ప్రజాపాలన ధరఖాస్తులు కార్యదర్శులు తీసుకుని ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

# రైతాంగాన్ని నట్టేట ముంచుతున్న ప్రభుత్వం

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*

ఏరు దాటినాక తెప్పను తగలేసిన చందంగా రైతాంగం పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు విమర్శించారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా తన వాక్ చాతుర్యంతో అట్టహాసంగా బహిరంగ సభలను నిర్వహిస్తూ తన మూడు నెలల పదవీకాలాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకొన్నాడన్నారు. తన ఎన్నికల వాగ్దానాలను నమ్మి ఎన్నో ఆశలతో గెలిపించిన రైతాంగాన్ని నట్టేట ముంచుతున్నాడని ఆరోపించారు. సాగర్ నీళ్లు రాక లక్షలాది రూపాయలు అప్పులు తెచ్చి బోర్లు, కరెంట్ మోటార్లు సమాకూర్చి సాగు చేస్తే తీరా పంట చేతికొచ్చే సమయానికి బోర్లు సైతం నీళ్లు పోయక ఎండిపోతున్న పంటల్ని చూసి బోరున ఏడుస్తున్న అన్నదాతల్ని నేటి వరకు పరామర్శించిన ఎమ్మెల్యే ఒక్కడు లేడని ఆగ్రహం వ్యక్తం చేసారు. మరో వారం రోజుల్లో ఎలక్షన్ నోటిఫికేషన్ రాబోతున్నా రైతుబంధు, రుణమాఫీ విషయంలో కబుర్లు చెప్తూ రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు కాలం వెళ్లబుచ్చుతున్నారని విమర్శించారు. ఎండిపోయిన పంటలకు నష్టపరిహారాన్ని చెల్లించాలని, రైతు బంధు, రైతు రుణ మాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెప్పటానికి రైతాంగం సిద్ధంగా ఉన్నదని హెచ్చరించారు.

# కుష్టు వ్యాధిపై ప్రజలకు అవగాహన పెంచాలి

–డాక్టర్ లక్ష్మీ ప్రసన్న



**అనంతగిరి ప్రభాతవార్త:** ఈనెల 11వ తేదీ నుండి 24వ తేదీ వరకు నిర్వహించే (ఎల్‌సీడీసీ)కుష్ఠు కేసుల అనుమానిత నిర్ధారణ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ఇంటికి వచ్చే ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని డాక్టర్ లక్ష్మీ ప్రసన్న కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఇంటింటికి ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు వెళ్లి స్పర్శలేని రాగి రంగు మచ్చలను గుర్తించి ఎవరైనా నిర్ధారణ అయినట్లయితే వారికి ఎండిటి చికిత్స ద్వారా వైద్యం అందిచింట్లైతే కుష్ఠు వ్యాధి నుండి పూర్తిగా నయం అవుతుందని, లేని పక్షంలో అంగవైకల్యం ఏర్పడుతుందని తెలిపారు. కుష్ఠు వ్యాధికి వైద్యం అందించిన వారు సాధారణ స్థితికి రావచ్చని, ముందుగానే మచ్చలు గుర్తించి మందులు క్రమం తప్పకుండా వాడాలని సూచించారు. అన్ని గ్రామాలలో కుష్టు వ్యాధిపై ఆరోగ్య కార్యకర్తలు అవగాహన పెంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్లు హరనాథ్, ప్రసన్న, ఆరోగ్య సిబ్బంది కళావతి, సురేంద్ర, విజయ్, కృష్ణమూర్తి, శ్రీదేవి, విజయ, మహేశ్వరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# దోమ నివారణతో దిగుబడులు

*మునగాల ప్రభాతవార్త:*



వరి పంట నశించే దోమపోటు నివారణతో దిగుబడులు సాధించవచ్చు అని కొట్టేవా ప్రతినిధి గురుస్వామి అన్నారు. గురువారం మునగాలలో నిర్వహించిన కొట్టావా సమావేశంలో మాటాడుతూ.. రబీలో ఆశించే దోమ పోటు అగ్గి తెగులు మెడ విరుపు మందులను ముందస్తుగా పిచికారి చేయాలి. దీంతో పంటలో రైతు ఆశించిన సాధింవచ్చు అన్నారు. పంటకు దోమపోటు మెడ విరుపు అత్యధికంగా పంట నష్టపరుస్తాయన్నారు. రబీ సీజన్‌లో కొట్టావా ప్లెక్సీలాన్ గెలీలియో సెన్సా వాడిన పంటను క్షేత్ర స్థాయిలో రైతులకు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతులు నల్లమాద శ్రీరాములు, వెంకటేష్, కొమురయ్య, లింగయ్య, అశోక్, వెంకట నరసింహారావు, వెంకన్న, రామాంజి, చందు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# చిరు ధాన్యాలు పిల్లల ఎదుగుదలకు దోహదపడతాయి

*అనంతగిరి ప్రభాతవార్త:*



చిరుధాన్యాలు అంగన్వాడీ పిల్లల ఎదుగుదలకు దోహదపడతాయని అనంతగిరి ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రవికుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అనంతగిరి మండల వ్యాప్తంగా నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిరుధాన్యాల ఉపయోగాలు, మహిళ గర్భిణీ స్త్రీగా ఉన్నప్పుడు వారు తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు వాడడం వల్ల పుట్టిన పిల్లల ఎదుగుదలకు అవి ఎలా దోహదపడతాయని తెలియజేశారు. పోషక విలువలు పిల్లలకి ఏ విధంగా అందుతాయని వివరంగా తెలిపారు. అంగన్వాడీ టీచర్లు చిరుధాన్యాలతో వివిధ రకాల వంటకాలు చేసుకొనివచ్చి ప్రదర్శనలో ఉంచారు. దానిలో భాగంగా తహసిల్దార్ రవికుమార్ మొదటి బహుమతిని వాయిలసింగారం అంగన్వాడీ -1 టీచర్ సుజాతకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ మంగా రెడ్డి, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ఆర్యవైశ్యులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

*మునగాల ప్రభాతవార్త:*



గురువారం స్థానిక మునగాల వాసవి భవన్‌లో మండల ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించిన ముఖ్యమంత్రి రేవర్ రెడ్డికి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతికి, మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్‌రావుకి కృతజత్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్యులకు అండగా తెలంగాణ ప్రభుత్వం నిలబడడం హర్షణీయం మండల ఆర్యవైశ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పోతుగంటి శ్రీనివాసరావు, కాపర్తి మణికంఠ కుమార్, వంగవేటి గురుమూర్తి, జిల్లా ఆర్యవైశ్య పెద్దలు నల్లపాటి శ్రీనివాస్, కందిబండ సత్యనారాయణ, అర్వపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

*నడిగూడెం, మార్చి14, ప్రభాతవార్త:*

మండలంలో ఈ నెల 15 నుంచి వచ్చేనెల 14 వరకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పశువైద్యాధికారి అఖిల తెలిపారు. మూడు టీంలను ఏర్పాటు చేసి గేదెలు, ఆవులకు టీకాలను వేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 15 నుంచి 19 వరకు బృందావనపురం, వల్లాపురం, తెల్లబెల్లి, 20 నుంచి 24 వరకు వేణుగోపాలపురం ,సిరిపురం, తెల్లబెల్లి, 25 నుంచి 29 వరకు నడిగూడెం, నారాయణపురం, రామాపురం, ఈ నెల 30 నుంచి ఏప్రిల్ 4 వరకు రామాపురం, కాగితరామచంద్రాపురం, రత్నవరం, ఏప్రిల్ 05 నుంచి 9 వరకు చాకిరాల, కరివిరాల, ఎకలాస్కాన్‌పేట, ఏప్రిల్ 10 నుంచి 14 వరకు శ్రీరంగాపురం, కేశవాపురం, ఎకలాస్కాన్‌పేట గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శ్రీ సీతారామ చంద్రస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

*నల్లగొండ అర్బన్, మార్చి 14, ప్రభాతవార్త:-*

నల్లగొండ మండలంలోని రాములబండ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 14 నుండి 24వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ దోమలపల్లి విజయ్ కుమార్ తెలిపారు. గురువారం దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీన ధ్వజారోహణం, బేరి పూజ, దేవత ఆహ్వానం రాత్రి 8 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి హాజరవుతారన్నారు. అదేవిధంగా ఈ నెల 22వ తేది ఉదయం 6 గంటలకు రథోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రోడ్డు భవనాలు, సినీ ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరై దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. దేవస్థానానికి పూర్వ వైభవం తేవడానికి దృఢ సంకల్పంతో



నూతన రథమును చేయించినట్లు తెలిపారు. 22వ తేదీన నిర్వహించనున్న రథోత్సవ కార్యక్రమంలో రథము లాగుటకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. 23వ తేదీన వసంతోత్సవం, చక్రవరి, నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేయు భక్తుల కోసం నల్లగొండ నుండి రాములబండ వరకు ప్రైవేట్ పాఠశాలలు ఉచిత బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవస్థాన కమిటీ సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు, గురువులు అడుగుజాడల్లో పయనించిన వారు ఉత్తమ పౌరులగా నిలుస్తారు

– మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి

**నల్లగొండ అర్బన్, మార్చి 14, ప్రభాతవార్త:-** తల్లిదండ్రులతో పాటు గురువులను గౌరవించి వారి అడుగు, జాడల్లో నడిచిన వారే సమాజంలో ఉత్తమ పౌరులుగా నిలుస్తారని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, డీఈవో బొల్లారం బిక్షపతి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఎం.వి.ఆర్ కాన్సెప్ట్ స్కూల్ ఆధ్వర్యంలో పాదపూజ మహోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సంర్భంగా వారు మాట్లాడుతూ బాల్యం అనేది జీవితంలో మరపురాని అనుభూతిని పంచుతుందని చెప్పారు. విద్యార్థి దశలో చేసే పనులే భావి జీవితానికి బాటలు వేస్తాయని పేర్కొన్నారు. విద్యార్థి జీవితం ఎంతో విలువైనదని, మనకు ఆసక్తి గల రంగంలో రాణించడం ద్వారా సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని అన్నారు. ప్రస్తుత జీవన విధానంలో విద్యార్థులు



తల్లిదండ్రులు మధ్య సంబంధ బాంధవ్యాలు ప్రేమాభిమానాలు తగ్గిపోవడం వల్ల విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు అవుతున్నారన్నారు. విద్యార్థులను సరియైన మార్గంలో నడిపి కుటుంబ విలువలు తల్లిదండ్రులు సమాజం పట్ల వారి బాధ్యతను సరైన రీతిలో నిర్వర్తించేటట్టుగా చేయడం ఈ పాద పూజా కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిఆర్ విద్యా సంస్థల చైర్మన్ కొలనుపాక రవికుమర్ మరియు పాల్గొన్నారు.




## మహిళ దారుణ హత్య

*దేవరకొండ, మార్చి 14, ప్రభాతవార్త:*



మహిళ దారుణ హత్యకు గురైన ఘటన పట్టణంలో కలకలం రేపింది. స్థానిక బస్‌డిపో పక్కన పాత విజయలక్ష్మి లాడ్జి పైన విగత జీవురాలై ఉండటాన్ని చూసి స్థానికులు భయబ్రాంతులకు గురయ్యారు. సిఐ నరసింహులు తెలిపిన వివరాల ప్రకారం డిండి మండలం గోనకోల్ గ్రామానికి చెందిన విభూతి శ్రీలత (37) 10 సంవత్సరాల క్రితం వివాహం చేసుకొని విడిపోయింది. దేవరకొండ పట్టణంలో ఉంటుంది. బుధవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేశారు. ఈ మహిళను హత్య చేసిన ప్రదేశం పక్కనే మద్యం సీసాలు, ఇతర వస్తువులు ఉండడంతో అఘాయిత్యానికి పాల్పడి హత్య చేశారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నటుల గురువారం సిఐ తెలిపారు.

## మంచి పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి

*చిట్యాల రూరల్, మార్చి 14, ప్రభాతవార్త:*



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పఖ్వాడ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్లీ చైల్డ్ కేర్ అండ్ సెంటర్ (ఈసిసిఈ) ప్రాముఖ్యత, మంచి ఆహార అలవాట్లు, గర్భిణులు తీసుకోవలసిన పౌష్టికాహారం, వారి ఆరోగ్యం, చిరుధాన్యాల వినియోగం, ఐవైసిఎఫ్ విధానాలపై గర్భిణీలు, బాలింతలు, మహిళలకు అవగాహన కల్పించారు. పోషణ్ బీ, పడాయి భీ థీమ్‌ను పోషణ్ పక్వాడ లోగో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిన్నారులు, కిశోర బాలికలు, బాలింతలను పోషకాహార లోపం నుంచి విముక్తులను చేయడం ఆరోగ్యవంతులను చేయడానికి పోషణ్ పక్వాడా దోహదపడనుందన్నారు. పాలు, గుడ్లు, కూరగాయలు, చిరుధాన్యాలతోపాటు మంచి పోషకాలున్న ఆహారాన్ని తీసుకోవాని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరితారాణి, అంగన్వాడీ టీచర్లు సుజాత, కవిత, గీత తదితరులు పాల్గొన్నారు.

# పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

*రామన్నపేట, మార్చి 14, ప్రభాతవార్త:*



విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ మల్లయ్య అన్నారు. గురువారం మండలంలోని సిరిపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో జీవితాల్లో 10వ తరగతి తొలిమెట్టు అని కష్టపడితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని చెప్పారు. వార్షిక పరీక్షలు బాగా రాసి మెరిసిన ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా వారు ఆకాక్షించారు. విద్యార్థులు గురువులను తల్లిదండ్రులను గౌరవించాలని, కష్టపడి చదివితే తప్పకుండా ప్రతిఫలం ఉంటుందని గుర్తుచేశారు. అనంతరం త్వరలో జరుగనున్న పదో తరగతి వార్షిక పరీక్షలు రాయనున్న విద్యార్థుల కోసం సింగిల్‌విండో వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్ర రవీందర్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు కోనూరు ముత్తయ్యలు సమకూర్చిన పరీక్ష అట్టలు, పెన్నులు, స్కేలు, పెన్సిల్లు మొదలైన పరీక్ష సామాగ్రిని వారు అందజేశారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెల్లా కుమారస్వామి, ఎంపిటిసి సభ్యుడు బడుగు రమేష్, మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మినర్సు, మాజీ ఉప సర్పంచ్ శ్రవణ్ రెడ్డి, కూనూరు ముత్తయ్య, అంబటి రవీందర్‌రెడ్డి, రిటైర్డ్ హెడ్మాస్టర్ గోవర్ధనచారి, సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, బండ శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్‌లు ఏర్పాటు చేయడం హర్షణీయం

*రామన్నపేట, మార్చి 14, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కులాలు, అన్ని వర్గాల వారిని దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ పరిణామమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పున్నరమేష్ అన్నారు. గురువారం రామన్నపేట మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా సకల జనులకు న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీనేనన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు కాకముందే మంత్రి వర్గంలో 16కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటులో మంత్రులు కోమటిరెడ్డి



వెంకట్‌రెడ్డి, నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం కృషి మరువలేనిదన్నారు. చేనేత కార్మికుల అభివృద్ధి, సంక్షేమం కోసం విన్నవించడానికి వెళ్తే గత పాలకులు సమయం కూడా ఇవ్వలేదని తెలిపారు. ఈ కార్పొరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సుమారు 30లక్షల మంది పద్మాశాలీలకు బతుకుపై ఒక భరోసా ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెల్లంకి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఐటిపాముల పెద్దులు, నాయకులు సంగిశెట్టి సుదర్శన్, కొంగరి జానయ్య, మిర్యాల భాస్కర్, వనం పురుషోత్తం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## పద్మశాలి సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు

*నల్లగొండ అర్బన్, మార్చి 14, ప్రభాతవార్త:-*

రాష్ట్ర ప్రభుత్వం పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం పట్ల పద్మశాలి సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటి రెడ్డి వెంకట రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు ఫ్లెక్సీలకు మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు పొట్ట బత్తుల సత్యనారాయణ మాట్లాడుతూ పద్మశాలిల అభివృద్ధికి కొర్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ గత ప్రభుత్వాలకు పద్మశాలి సంఘం ఆద్వర్యంలో ఎన్నో వినతి పత్రాలు అందజేసిన ఫలితం లేకుండా పోయిందని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే కార్పొరేషన్ ఏర్పాటు చేసి పద్మశాలీల అభ్యున్నతి కోసం పనిచేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. సిఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం కార్యదర్శిలు కర్నాటి యాదగిరి, రాపోలు సతీష్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి మంత్రి రావాలని కోరుతూ ప్రత్యేక పూజలు

చండూరు,14మార్చి,ప్రభాతవార్త:



మునుగోడు నియోజకవర్గ శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవిరావాలని కోరుతూ చండూరు పట్టణంలోని శ్రీ మార్కండేయ స్వామి 75వ వార్షిక ఉత్సవాలలో భాగంగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణోత్సవం సందర్భంగా చండూరు పట్టణ పద్మశాలి యువకులు గురువారం అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జూలూరు వెంకటేశ్వర్లు, ఏలే శ్రీనివాసులు, తీరందాసు నందు,రావిరాల రాజేంద్రప్రసాద్, సంగెపు శ్రీను,చిలుకూరి భాస్కర్ ,వల్లకీర్తి వెంకటేశం, సంగెపు భూపతి,రాపోలు రవికుమార్, సంగెపు శ్రీకాంత్, కర్నాటి సద్గురు, పద్మం పవన్, మేడిపల్లి లక్ష్మణ్,వనం రామకృష్ణ, గంజి భిక్షం,సంగెపు మల్లేష్,గజం ఉమేష్, వల్లకాటి వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం

చండూరు,14మార్చి,ప్రభాతవార్త:



పద్మశాలి కార్పోరేషన్ ఏర్పాటును స్వాగతిస్తూ,అందుకు మంత్రి మండలిలో సిఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేసూనత పట్టణ పద్మశాలి యువకులు స్థానిక కొండా లక్ష్మణ్ బాపూజి విగ్రహం వద్ద సిఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు.అనంతరం వారు మాట్లా డుతూ కార్పోరేషన్‌కు వెయ్యి కోట్ల బడ్జెట్ కేటాయించాలని కోరారు. అదేవిదంగా మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రిపదవి రావాలని కోరుతూ మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో జూలూరు వెంకటేశ్వర్లు, తీరందాసు నందు,రావిరాల రాజేంద్రప్రసాద్, సంగెపు శ్రీను,చిలుకూరి భాస్కర్ ,వల్లకీర్తి వెంకటేశం,సంగెపు భూపతి,రాపోలు రవికుమార్, సంగెపు శ్రీకాంత్, కర్నాటి సద్గురు,పద్మం పవన్, మేడిపల్లి లక్ష్మణ్,వనం రామకృష్ణ, గంజి భిక్షం, సంగెపు మల్లేష్, గజం ఉమేష్, వల్లకాటి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## నీలకంఠ రామస్వామి కమిటీ చైర్మన్‌గా యాదగరి

మర్రిగూడ, మార్చి 14, ప్రభాతవార్త:-

మండలంలోని చర్లగూడ గ్రామం శ్రీ నీలకంఠ రామస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పదవి పదిలమేనని ఎండోమెంట్ జై రామయ్య తెలిపారు. ఈ నెల ఒకటిన శ్రీ నీలకంఠ రామస్వామి కమిటీ చైర్మన్‌గా శివన్నగూడ గ్రామ వాస్తవ్యులు రాపోలు యాదగిరిని ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక చెల్లకూడదంటూ ఆయనను తొలగొంచాలని కొందరు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే చైర్మన్‌గా రద్దు చేస్తూ కోర్టు ఆదేశాలు జారీచేసినట్లు సోషల్ మీడియాలో వచ్చిన వార్తలపై నూతన కమిటీ చైర్మన్ రాపోలు యాదగిరి స్పందించారు. ఈ సందర్భంగా ఎండోమెంట్ ఈవో జై రామయ్య ప్రభాతవార్తతో మాట్లాడుతూ...చైర్మన్ పదవి పదిలమేనని రద్దు చేయ బడలేదని తెలిపారు. అంతేకాకుండా పూర్వీకుల నాటి నుండి దేవాలయ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న పెద్దలు కూడా ఉత్సవాల్లో పాల్గొనేందుకు ప్రతి ఒక్కరూ సహరించాలని ఉత్తర్వులు జారీ చేసిందంటూ ఈవో తెలిపారు. ఉత్తర్వులో చైర్మన్ పదవి రద్దు అయ్యిందనే వాస్తవం కోర్టు జారీ చేసిన ఉత్తర్వులో ఏమాత్రం లేదని తెలిపారు.



## దేశంలో డబుల్ ఇంజన్‌తోనే అభివృద్ధి సాధ్యం

–మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

**మర్రిగూడ, మార్చి 14, ప్రభాతవార్త:-** దేశంలో డబుల్ ఇంజన్‌తోనే అభివృద్ధి సాధ్యమని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ గురువారం మర్రిగూడ




మండల కేంద్రం బీజేపి కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు అన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ పదేండ్ల మోడీ పరిపాలనలో దేశంలో ఎనలేని అభివృద్ధి చేశారని దశాబ్దకాలంగా నిరీక్షించిన రామాయణ రామాలయ నిర్మాణం, 370 ఆర్టికల్, 11 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం, 80 కోట్ల మందికి ఉచిత బియ్యం పంపిణీ మోడీ పరిపాలనలో సంక్షేమాలు జరిగాయన్నారు. దేశంలోనే అద్భుతామైన రహదారులు ఎయిర్పోర్టు నిర్మాణం చేపట్టిన ఘనత మోడీ దేనని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో ఎంపీగా తనను గెలిపించినట్లయింతే కేంద్ర బడ్జెట్ నిధులతో మరింత అభివృద్ధికి కృషి చేస్తామాని బూర తెలిపారు. ఆర్.ఆర్.ఆర్ నిర్మాణము, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణంలో కేంద్ర నిధులతో ఆయన హామీ ఇచ్చారు. అందువల్ల రానున్న ఎన్నికల్లో భువనగిరి ఎంపీగా తనని గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల అధ్యక్షులు పి.రాజేంద్ర నాయక్, బిజేపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

చింతపల్లి,14మార్చి,ప్రభాతవార్త:



చింతపల్లి మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తంగెళ్ల లక్ష్మయ్య అతని భార్య తంగెళ్ల అంజమ్మ ఇద్దరు వారి ద్విచక్రవాహనంపై అన్న బోయినపల్లి నుండి హరిజనాపురం వెళుతుండగా, చింతపల్లి పెట్రోల్ బంక్ సమీపంలో హోండా సిటి కారు అతి వేగంగా ఢీ కొట్టడంతో తంగెళ్ల లక్ష్మయ్య(64) అక్కడికక్కడే మృతి చెందాడు. అతని భార్య అంజమ్మకు తీవ్ర గాయాలు కాగా కొత్తపేటలోని సాయి సంజీవని ఆసుపత్రికి తరలించారు.మృతుడి తమ్ముడు తంగెళ్ల వెంకులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యాదయ్య తెలిపారు.




## అక్రమ రిజిస్ట్రేషన్‌లపై విచారణ

చండూరు,14మార్చి,ప్రభాతవార్త:



చండూరు మున్సిపల్ కేంద్రంలో కొందరు జర్నలిస్టులు అక్రమంగా గ్రామ పంచాయతీ 10 శాతం భూములను రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఇటీవల జర్నలిస్టులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంచార్జ్ డిఎల్‌పిఓ మహ్మద్ పర్వేజ్ గురువారం మండల పరిషత్ కార్యా లయంలో విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్‌లలో అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్లు తెలిపారు.మున్సిపల్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించినట్లు తెలిపారు. ఈ విచారణకు పంచాయతీ కార్యదర్శి హాజరు కాకపోవడంతో సోమవారం మళ్లి విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు.

## ఆలయ ముఖ ద్వారము పనులు ప్రారంభించిన పొనుగోటి అంజన్‌రావు

మర్రిగూడ, మార్చి 14, ప్రభాతవార్త:-



మండల కేంద్రంలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయ ముఖద్వారము (ఆర్చ్) నిర్మాణం భూమి పూజ పనులను గురువారం రోజున రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు పొనుగోటి అంజన్‌రావు దంపతులు, దేవస్థాన కమిటీ సభ్యులు, మర్రిగూడ గ్రామ పెద్దలు ఈ భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంజన్‌రావు రెండు లక్షల రూపాయలు తన సొంత ఖర్చులతో ఈ ఆర్చ్ నిర్మాణ సనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పొనుగోటి విజయ రామారావు, మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

...సిడిపివో లావణ్యకుమారి

చింతపల్లి,14మార్చి,ప్రభాతవార్త:

చిరు ధాన్యాలతో గర్భిణి,బాలింతలకు మెరుగైన ఆరోగ్యం చేకూరుతుందని సిడిపివో లావణ్యకుమారి తెలిపారు. చింతపల్లి మండలం గోడుకొండ్ల వెంకటేశ్వర నగర్(మాల్) 4అంగన్వాడీ సెంటర్‌లలో పోషణ్ పక్వాడలో భాగంగా అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్య క్రమాలను గురువారం ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్ఞానేశ్వరితో ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా సిడిపివో లావణ్యకుమారి హాజరై మాట్లాడుతూ చిరు ధాన్యాలతో గర్భిణి, బాలింతలకు మెరుగైన ఆరోగ్యం చేకూరుతుందని, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు గల ఆహార పదార్థాల గురించి వివరించి, కిషోరబాలలు రక్తహీనతకు గురి కాకుండా ఐరన్ మాత్రలు తీసుకోవాలని, 5సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ సెంటర్‌కు పంపాలన్నారు.నాలుగు సెంటర్‌లలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేయడం జరిగిందని,ఆయా సెంటర్‌లలో పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు స్వప్న,పారిజాత, యాదమ్మ, నీలావతి, ఆయాలు బక్కమ్మ, ప్రభావతి, లక్ష్మమ్మ, ఎల్లమ్మ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



# దేవాలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల, మార్చి 14, ప్రభాతవార్త:** స్థానిక కనకదుర్గ దేవాలయ అభివృద్ధికి అన్ని విదాల చర్యలు తీసుకుంటామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం దేవాలయ నూతన కమిటి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. దేవాలయ అభివృద్ధికి ప్రస్తుతం మంజూరైన నిధులతో పాటు మరికొన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. నూతన కమిటీ సభ్యులు దేవాలయానికి వచ్చు భక్తులకు మౌలిక వసతులు కల్పించాలని ఆయన ఆకాంక్షించారు.దేవాలయ కమిటి నూతన చైర్మన్‌గా మారగోని ఆంజనేయులు గౌడ్, సభ్యులుగా బుద్ద విమల కృష్ణమూర్తి, గంజి వెంకటేశ్వర్లు, వరకాంతం నర్సిరెడ్డి, రుద్రారపు లింగయ్య జిట్ట సాయిలు, వనమా నిఖిల్‌కుమార్, ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య యాదవ్ కౌన్సిలర్‌లు కోనేటి కృష్ణ,



రెముడాల లింగస్వామి, బెల్లి సత్తయ్య, జడల పూలమ్మ, పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మి నరసింహా నాయకులు నర్రా మోహన్‌రెడ్డి, ఎద్దులపురి కృష్ణ, గోలి గణేష్, దేవాదాయ శాఖ అధికారులు వెంకటలక్ష్మి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి జీవితంలో పదోతరగతి కీలకం

### ఎంపిటిసి సభ్యురాలు దేశబోయిన స్వరూపనర్సింహ



**చిట్యాల రూరల్, మార్చి 14, ప్రభాతవార్త:** విద్యార్థులు జీవితాల్లో పదోతరగతి, అందులో సాధించే ఫలితాలు ఎంతో కీలకమని వెలిమినేడు ఎంపిటిసి సభ్యురాలు దేశబోయిన స్వరూప నర్సింహ అన్నారు. మండలంలోని వెలిమినేడు గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు తొమ్మిదో తరగతి చదువుతున్న ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. పరీక్షలకు తక్కువ సమయం ఉన్నందున చదువుపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. బాగా చదువుకొని పరీక్షలు బాగా రాసి, వందశాతం ఫలితాలు సాధించి గ్రామానికి, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఉన్నత లక్ష్యాలను నిర్ధేశించుకొని వాటికి తగ్గట్టుగా కష్టపడి చదివితే భవిష్యత్తు బంగారుమయం చేసుకోవచ్చని అన్నారు. అదేవిధంగా విద్యార్థుల విద్యాభ్యాసం కోసం అన్ని విధాల తాము ఎల్లప్పుడు అండగా ఉంటామని వెల్లడించారు. త్వరలో పదో తరగతి వార్షిక పరీక్షలు రాయనున్న విద్యార్థుల కోసం ఆ గ్రామానికి చెందిన నాతి కిరణ్‌కుమార్ గౌడ్ సమకూర్చిన పరీక్ష ప్యాడ్లు, పెన్నులు తదితర పరీక్ష సామాగ్రిని ఆమె అందజేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ పదేళ్ళ అనుభవాలను తోటి విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, యువజన నాయకులు గోలి సాయికిరణ్, అరూరి పవన్, కురాకుల బాలు, అంతటి ఆదిప్రకాష్, అరూరి ప్రణీత్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతకు సహకరించాలి : మున్సిపల్ చైర్మన్

**చిట్యాల, మార్చి 14, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ కేంద్రం 1వ వార్డు శివనేనిగూడెంలో స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి తడి పొడి చెత్తబుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెతనతను తడి, పొడి చెత్తబుట్టలో వేరువేరుగా వేసి మున్సిపాలిటీ పరిశుభ్రతకు సహకరించాలని అన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో వార్డుని మరింత అభివృద్ధి చేస్తానని వార్డులో ఉన్న ప్రతి ఒక్క సమస్యని పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. డంపింగ్ యార్డు, కోతుల సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు కోరగా సమస్యని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్



వీరేందర్, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, రెముడాల లింగస్వామి, నాయకులు ఎల్ల మల్లేష్, సిలివేరు శేఖర్, నూతి సైదులు, దేవనక పెద్దలు, గోంద్ర మహేందర్‌రెడ్డి, ఎడ్ల మహాలింగం, మల్లెబోయిన మల్లేష్, రుద్రవరం సహ దేవులు, గంగపురం లింగస్వామి, రుద్రవరం స్వామి, రామచంద్రం, ఉపేంద్రరెడ్డి, బొబ్బలి శ్రీనివాస్‌రెడ్డి, నూతి రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

### ఆసరా సేవాసంస్థ అధ్యక్షులు మేడి హరికృష్ణ

**చిట్యాల రూరల్, మార్చి 14, ప్రభాతవార్త:** పదో తరగతి విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు మేడి హరికృష్ణ పేర్కొన్నారు. గురువారం చిట్యాల మండల ఉరుమడ్ల గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న




విద్యార్థులు త్వరలో జరగనున్న వార్షిక పరీక్షలకు హాజరుకానున్న నేపథ్యంలో ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్ మొదలైన పరీక్ష సామాగ్రిని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.స్వామితో కలిసి వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రాథమిక స్థాయిలో విజ్ఞాన పెంపొందించుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదయ్య, శ్రీనివాస్, రాంమూర్తి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదవాలి

**నార్కట్‌పల్లి, మార్చి 14 ప్రభాతవార్త**



పదోతరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు ప్రణాళికా బద్ధంగా చదవాలి అని ఆసరా సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ విద్యార్థులకు సూచించారు.గురువారం మండలంలోని నెమ్మాని గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు సంస్థ ఆధ్వర్యంలో భవిష్యత్తు ప్రణాళికా పుస్తకాలను పంపిణీ చేసి మాట్లాడారు.పదవ తరగతి తరువాత పలు కోర్సులు వాటితో భవిష్యత్తుపై అవగాహన పెంచేలా పుస్తకాన్ని రూపొందించి విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యయులు బి.శ్రీనివాస్ రావు, బుర్రి ఎల్లేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

**మఠంపల్లి మార్చి 14 ప్రభాతవార్త** గురువారం ఉదయం 5గంటల సమయంలో అక్రమంగా పిడిఎస్ బియా య్యన్ని తరలిస్తున్న టాటా ఏసి వాహనాన్ని పట్టుబడి చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మఠంపల్లి ఎస్ఐ రామాంజనేయులు గురువారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉదయం 5గం.సమయంలో ఏపి 39యుజి 9896 నెంబర్‌గల టాటా ఏసి వాహనం గుండ్లపల్లి గ్రామానికి చెందిన తవణం పద్మ 60 బస్తాలు సుమారు (30 క్వింటాళ్ల) రేషన్ బియ్యాని ౖ అక్రమంగా తరలి సు ్తండగా పట్టుబడి చేసినట్లు తెలిపారు. నేరస్తురాలు పద్మ, వాహనం డ్రైవర్ పరారీలో ఉన్నట్లు



ఆయన తెలిపారు. రేషన్‌బియ్యం అక్రమంగా తరలించే వ్యాపా రులపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.




## కేతేపల్లి మండల సర్వసభ్య సమావేశం

**కేతేపల్లి, మార్చి 14, ప్రభాతవార్త:** కేతేపల్లి మండల సర్వసభ్య సమావేశం ఈనెల 16వ తేది శనివారం నాడు నిర్వహించబడుతుందని కేతేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ సమావేశం మందిరంలో ఉదయం 11 గంటలకు యంపిపి పెరుమాళ్ళ శేఖర్ అధ్యక్షతన జరిగే ఈ సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు తమ నివేదికలతో సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

## సరియైన ఆరోగ్య అవగాహనతో పోషకాహార లోపాన్ని జయించాలి

### – గైనకాలజిస్ట్ డా॥కె.సుష్మ ఎచ్‌బి



**నకిరేకల్, మార్చి 14, ప్రభాతవార్త:-** నల్లగొండ జిల్లా, నకిరేకల్ మండలంలోని నోముల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు కౌమారము మార్పులు తీసుకోవలసిన జాగ్రత్తలు అనే అంశముపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు వక్తగా ప్రముఖ గైనకాజిస్ట్ డా॥సుష్మ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఎస్.సుందరి, ఉపాధ్యాయులు ఎం.కవిత, టీ.జ్యోతి పాఠశాల విద్యార్థునులు పాల్గొన్నారు.

## లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేయాలి - ఎస్సై

### మంచి ప్రవర్తనతో నవ సమాజ నిర్మాణానికి తోడ్పడాలి

**నార్కట్‌పల్లి, మార్చి 14 ప్రభాతవార్త**



విద్యార్థి దశ నుండే బంగారు భవిష్యత్తుకు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని లక్ష్యసాధనకు కృషి చేయాలని నార్కట్‌పల్లి ఎస్సై ఎన్.అంతిరెడ్డి విద్యార్థులకు సూచించారు.గురువారం మండలంలోని అమ్మనబోలు గ్రామంలో అమ్మనబోల్ స్టూడెంట్ ఫౌండేషన్ (ఏఎస్ఎఫ్) ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేసే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.ఈ నెల 18 నుండి ప్రారంభమయ్యే పరీక్షలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని ఆయన సూచించారు.అందరూ కూడా మంచి ప్రవర్తనతో బాగా చదువుకొని కన్న తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకొస్తూ నవ సమాజ నిర్మాణంలో పాత్రులు కావాలని ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాయామ ఉపాధ్యాయులు చింతకాయల పుల్లయ్య కోరారు.మొత్తం 50 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సృజన కుమారి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు ఫౌండేషన్ సభ్యులు అయిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# రానున్న పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి:**
ఎన్నికల నిర్వహనలో నోడల్ అధికారులది కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకై నియమించిన నోడల్ అధికారులతో గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన అంశాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పార్లమెంటు ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని ఆమె కోరారు. అన్ని విషయాలపై నోడల్ టీములకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని శిక్షణ నోడల్ అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్‌ను ఆదేశించారు. మొదటి ర్యాండైజేషన్ తర్వాత పిఒ, ఏపీఓలకు సైతం శిక్షణ ఏర్పాటు చేయాలన్నీరు. ఎన్నికల సామాగ్రికి సంబంధించి ఎప్పటికప్పుడు రాష్ట్రస్థాయి నోడల్ అధికారులతో సంప్రదింపులు చేస్తూ ఎన్నికల సామాగ్రిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఎన్నికల మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి, డిపిఓ మురళిని ఆదేశించారు. ట్రాన్స్పోర్ట్‌లో భాగంగా అవసరమైన వాహనాల ఏర్పాటు అంతరాష్ట్ర సరిహద్దులలో, జిల్లా సరిహద్దు చెక్ పోస్టులలో సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ఇందులో పోలీస్, ఆర్టీవో, ఆర్టీసీ, ఎక్సైజ్ ఉద్యోగులను నియమించాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని రకాల యాప్‌లతో పాటు ఎంసీఎంసీ, సి-విజిల్ పై కంప్యూటరైజేషన్ ఆన్లైన్ శిక్షణ ఇవ్వాలని కంప్యూటరైజేషన్ నోడల్ అధికారి, డిఐఓ గణపతి రావును ఆదేశించారు. పట్టణ స్థాయి నుండి గ్రామస్థాయి వరకు ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని, ముఖ్యంగా వలస కూలీలు, దివ్యాంగులు, మహిళా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని, ప్రత్యేకించి హోం ఓటింగ్‌పై సరైన అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాల్సిందిగా స్వీప్ నోడల్ అధికారి, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డిని ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికలకు అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, అంతర్ రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్ పోస్టుల ఏర్పాటు, సెక్టోరల్ అధికారుల నియామకం, తదితర విషయాలపై దృష్టి సారించాలని అదనపు ఎస్పి రాములు నాయక్‌తో కోరారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన వెంటనే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 24 గంటలు, 42 గంటలు, 72 గంల్లో తీసుకోవాల్సిన చర్యలపై తూచ తప్పకుండా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేస్తూ ముందుకు సాగాలని ఎన్నికల ప్రవర్తన నియమావళి నోడల్ అధికారి డిప్యూటీ సీఈవోను ఆదేశించారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణ పోస్టల్ బ్యాలెట్ వీటన్నిటిపై సంబంధిత నోడల్ అధికారలు చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే మీడియా నిర్వహణ, పెయిడ్ న్యూస్ తనిఖీ చేయడం, ప్రకటనల ముందస్తు అనుమతి వంటి వాటిపై మీడియా నోడల్ అధికారి దృష్టి సారించాలన్నారు. కమ్యూనికేషన్ ప్లాన్ రూపొందించడం, ఓటరు జాబితా తయారుపై సంబంధిత నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల సందర్భంగా వచ్చే ఫిర్యాదులను వెంట వెంటనే పరిష్కరించడం,సి విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులకు తక్షణమే స్పందించి పరిష్కరించాలని డిఆర్ఓ రాజ్యలక్ష్మిని ఆదేశించారు. అబ్జర్వర్లకు ఏర్పాటు చేసే లైసెన్ అధికారులు, దివ్యాంగుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసే వీల్ చైర్లు, డేటా, అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాల ఏర్పాటు, పోలింగ్ సిబ్బందకి, అధికారులకు ఏర్పాటు చేసే సంక్షేమ కార్యక్రమాలపై ఆమె సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, అదనపు ఎస్పి రాములు నాయక్ మరియు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.





# దశలవారీగా యాదగిరిగుట్ట అభివృద్ధికి కృషి

### ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**
యాదగిరిగుట్ట రోడ్డు విస్తరణలో భాగంగా షాప్‌లు, ఇల్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం నూతనంగా నిర్మించి ఇచ్చిన వాణిజ్య సముదాయలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య రిబ్బన్ కట్ చేసి నూతన ఒక షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. మన యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో ఈ వాణిజ్య సముదాయంలో వ్యాపారం దినదిన అభివృద్ధి చేయాలని ఆకాక్షించారు. యాదగిరిగుట్టను అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. లబ్ధిదారులకు కేటాయించిన అన్ని షాపులను త్వరలోనే వారికి అందజేస్తామని తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా విచ్చేసి బ్రహ్మోత్సవాలకు హాజరయ్యారని తెలిపారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి కూడా చెప్పారని తెలిపారు.

# భువనగిరి ఖిల్లాపై బిజెపి జెండా ఎగురడం ఖాయం : బూర





**చౌటుప్పల్, మార్చి 14 ప్రభాతవార్త**
రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఖిల్లాపై బిజెపి జెండా ఎగురడం ఖాయమని బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ అన్నారు. నియోకవర్గ పర్యటనలో భాగంగా గురువారం చౌటుప్పల్ మండలంలోని కాట్రేవు, ఆరెగూడెం, చౌటుప్పల్ మున్సిపాలిటీల్లో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ముఖ్య కార్యకర్తలు, నాయకులతో ఆయన సమావేశమై ఎన్నికల నిర్వాహణపై సమీక్షించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తాను ఎంపీగా గెలువకపోతే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని, భువనగిరి అభివృద్ధిపై తన సవాల్‌ను స్వీకరించి కోమటిరెడ్డి బ్రదర్స్ ముందుకు రావాలన్నారు. ప్రతి సంక్షేమ పథకం మోడీ ద్వారానే అమలు అవుతుందన్నారు. ఉచిత రేషన్, పెన్షన్, విద్యుత్, ఎరువుల సబ్సిడి, రైతులకు పంట సహాయం తదితరాలను పూర్తిగా మోడీ ప్రభుత్వంతోనే అందుతున్నాయన్నారు. మోడీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో భారీ విజయం కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, రన్నాటి ధనుంజయ్య, దోనూరి వీరారెడ్డి, దూడల భిక్షం, రామనగోని శంకర్, దాసోజు భిక్షమాచారి, పోలోజు శ్రీధర్, రిక్కల సుధాకర్‌రెడ్డి, వెంకటేశం, కాసుల వెంకటేశం, వనం ధనుంజయ్య, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కడారి అయిలయ్య, సందగళ్ల కిరణ్, గోశిక పురుషోత్తం, వంగా రాము, కాసుల శేఖర్, సతీష్, మల్లేశం, బాతరాజు లింగస్వామి, బుచ్చయ్య తదితరులున్నారు.

# అన్ని పాఠశాలల్లో జూన్ 15నాటికి పనులు పూర్తి చేయాలి

### ప్రభుత్వపాఠశాలలో కనీస మౌళిక వసతులు కల్పించాలి
### అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు సమర్ధవంతంగా పనిచేయాలి
### వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**నల్గొండ, ప్రభాతవార్త ప్రతినిధి:-**
రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో అత్యవసర పనులను చేపట్టి జూన్ 10 నాటికి పనులు పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు.గురువారం హైద్రాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి ఏర్పాటుపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు.నూతన కలెక్టరేట్ వీడియో కాన ఫ్రెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన పాల్గొన్నారు.ఇట్టి వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ మహిళా శక్తి కార్యాక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వపాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమీటిలను సత్వరమే ఏర్పాటు చేయాలని, సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటిలో మహిళా సంఘం నాయకురాలు అధ్యక్షురాలిగా,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మెంబర్ కన్వీనర్‌గా ఉంటారని అన్నారు.గ్రామంలో 2,3 మహిళా సంఘాలు ఉంటే పాఠశాలకు దగ్గరగా ఉన్న మహిళా సంఘానికి మొదటి సంవత్సరం అవకాశం కల్పించాలని కమిటీ అద్యక్షులు, మెంబర్ కన్వీనర్ కలిసి పాఠవాలలో చదివే విద్యార్థుల తల్లుల కమిటి సభ్యులుగా ఎంపిక చేస్తారని, రెండు సంవత్సరాల పాటు పాఠశాల నిర్వహణ కమిటి ఉంటుందని అమ్మపాఠశాల నిర్వహణ కమిటికి ప్రత్యేక బ్యాంక్ ఖాతా ప్రారంభించాలని సిఎస్ సూచించారు.ప్రభుత్వపాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూనిఫామ్ కుట్టే బాధ్యతను సైతం స్వశక్తి మహిళాసంఘాలకు కేటాయించామని,జిల్లాలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాంలో కుట్టే సామర్థ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వారికి వెంటనే ఆర్డర్ అందించాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు.జిల్లాలో అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ అధికారులకు మండలాల వారీగా ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలుగా కలెక్టర్ నియమించాలని సదరు ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలను జిల్లా సమాఖ్యకు కలెక్టర్‌కు సమర్పించాలని అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద 25వేల రూపాయల వరకు ఎమర్జెన్సీ నిధులు వినియోగించవచ్చని, మిగిలిన పన్నులు జిల్లా సమాఖ్యకు కేటాయించాల్సి ఉంటుందని, డిఎంఎఫ్టి, ప్రత్యేక అబివృద్ధి నిధులను వినియోగించుకొని పాఠశాలలో మౌళిక వసతులు చేపట్టాలని అన్నారు.పాఠశాలలో చేపట్టిన పనులకు లక్ష రూపాయల వరకు ఎంపిడివో పరిశీలించి బిల్లులు చెల్లిస్తారని, లక్షకు పైగా పనులకు ఎంబుక్‌లను పరిశీలించి జిల్లా కలెక్టర్ చెల్లింపులు చేస్తారని, అవసరమైన నిధులు కలెక్టర్ వద్ద అందుబాటులో ఉంచుతామని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌డిఒ డి.రాజ్యలక్ష్మి, డిఆర్డిఒ నాగిరెడ్డి, డిఇఓ బిక్షపతి, జెడ్పి సిఈవో ప్రేమ్ కరణ్‌రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# అడుగంటుతున్న భూగర్భజలాలు



## ఆందోళనలు పట్టణ ప్రజలు

**కోదాడ టౌన్, ప్రభాతవార్త :**

కోదాడ మున్సిపల్ పరిధిలో మార్చి మొదటి వారం నుంచే భూగర్భ జలాల మట్టం పడిపోవడంతో పట్టణ ప్రజలు రానున్న వేసవిలో పరిస్థితి ఎలా ఉంటుందో అన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో 9,905 మిషన్ భగీరథ కనెక్షన్ల ద్వారా రోజుకు 6ఎంఎల్‌డీ నీటిని ప్రాంతాల వారీగా రెండు రోజులకు ఒకసారి సరఫరా చేస్తున్నారు. గృహాలలో నీటి వినియోగం అధిక భాగం వృధా అవుతున్నప్పటికి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. మిషన్ భగీరథ పైపులైన్లకు ఇండ్ల వద్ద ఎలాంటి నియంత్రికలు లేకపోవడంతో పెద్ద మొత్తంలో నీరు డ్రైనేజీలలో కలుస్తుంది. మరో వైపు బహుళ గృహాల సముదాయాలలో మిషన్ భగీరథ నీళ్ళు అరకొరగా సరిపెట్టుకోవడం జరుగుతుంది. నైరుతి రుతుపవనాల సీజన్ అయిన జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సరైన వర్షాపాతం లేకపోవడంతో భూగర్భజలాలు క్రమంగా తగ్గిపోతున్నాయి. దీనికి తోడు వర్షాభావం కారణంగా సాగర్ ఎడమ కాలువకు నీటిని తగినంతక విడుదల చేయకపోవడంతో కూడా భూగర్భజలాల నీటిమట్టంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఒక్క జూన్ నెలలో సాధారణ వర్షాపాతం 107 ఎంఎంకు 536 ఎంఎంల వర్షం కురవగా .. తరువాత నెలల్లో నోట్ వర్షపాతం నమోదైంది. ఈశాన్య రుతుపవనాల కాలం అయిన అక్టోబర్ నుంచి డిశంబర్ వరకు కురవాల్సిన వర్షంలో అక్టోబర్ నెలలో పూర్తిగా వర్షం పడకపోవడంతో నవంబర్, డిశంబర్‌లలో 19.8 మిల్లీమీటర్‌లకు గాను 3 ఎంఎం, 2 ఎంఎంలు మాత్రమే వర్షపాతం నమోదు అయ్యింది. దీనికి తోడు నిబంధనల మేరకు నూతనంగా చేపట్టిన ప్రతి గృహ నిర్మాణాలకు తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇటీవల నిర్మించిన ప్రభుత్వ కార్యాలయాలలో సైతం వీటి జాడ లేకపోవడం గమనార్హం. మున్సిపల్ పరిధిలో నిర్మాణాలకు అనుమతి పొందే సమయంలో బిజీగా ఇంకుడు గుంతల నిర్మాణానికి నిర్దేశిత మొత్తాన్ని వసూలు చేసి సదరు ఇంకుడు గుంతలు నిర్మించినట్లు అయితే ఆ మొత్తాన్ని తిరిగి ఇవ్వాల్సి ఉంటుంది. లేనిపక్షంలో వాన నీటిని ఒ డి ని పట్టు కునేందుకు అనువైన ప్రదేశాలలో ఆ నగదుతో ఇంకుడు గుంతలు నిర్మించాల్సి ఉండగా ఆ దిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. దీంతో పట్టణంలో పలు ప్రాంతాలలో క్రమంగా నీటి ఎద్దడి నెలకొంటుంది. ఇప్పటికే మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల పట్టణ ప్రజలు నీటి వినియోగంపై జాగ్రత్త వహించాలని ప్రజలకు సూచించారు. తక్షణమే ఇంజనీరింగ్ విభాగపు సిబ్బంది గృహాలలోని మిషన్ భగీరథ పైపులైన్‌ల నుంచి వృధాగా వెళ్తున్న నీటిని కట్టడి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

## పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

**ప్రభాతవార్త సూర్యాపేట:**



పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకై జిల్లా వ్యాప్తంగా రేపటినుండి సాముహిక టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. రేపటి నుండి జిల్లా వ్యాప్తంగా మూడు లక్షల 85 వేల పద్దెనిమిది పశువలకు ఈనెల 15 నుండి ఏప్రిల్ 14 వరకు నెలరోజుల పాటు పశువులకు గాలికుంటు వ్యాధి నివాణ టీకాలు వేయడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమాన్ని జిల్లాలో సమర్ధవంతంగా నిర్వహించడానికి పశువైద్య, అలాగే పశుసంవర్ధక శాఖ ద్వారా 260 మంది సిబ్బందితో 63 టీముల ద్వారా సకల ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ టీకా కార్యక్రమాన్ని జిల్లా సమస్త పశుపోషకులు సద్వినియోగం చేసుకొని తమ పశువులు ప్రమాదకరమైన ఈ వ్యాధి భారిన పడకుండా జాగ్రత్తపడాలని సూచించారు. వివరాలను విధిగా భారత్ పశుదాన్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. టీకా సమయంలో ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినచో వెంటనే స్పందించాలని, అందుకోసం అత్యవసర మందుల కిట్‌ని వెంట ఉంచుకోవాలని టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

# శిధిలావస్థలో విజ్ఞాన గని

**భవన నిర్మాణానికి 15 లక్షల నిధులు మంజూరు**

**నిధులు మంజూరైనా ముందుకు సాగని భవన నిర్మాణం**

**గత రెండు నెలల క్రితం గ్రంథాలయ తలుపులు పగులగొట్టిన ఆకతాయిలు**

**2019నుండి ఇన్చార్జ్ లైబ్రేరియన్**

**ఔట్‌సోర్సింగ్ సిబ్బందితోనే కొనసాగుతున్న గ్రంథాలయ నిర్వహణ**

**పెన్‌పహాడ్,14మార్చి,ప్రభాతవార్త:**

ప్రజలకు పాఠకులకు విజ్ఞానాన్ని అందించే గనిగా పేరొందిన గ్రంథాలయం మండల కేంద్రంలో గత 40 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసినప్పటికీ కొంతకాలంగా శిధిలావస్థలో ఉన్న చిన్నపాటి కమ్యూనిటీ హాల్లో కొనసాగింది.గత కొన్ని సంవత్సరాల క్రితం మండలానికి నూతన పోలీస్ స్టేషన్ మంజూరు కావడంతో పాత పోలీస్ స్టేషన్ భవనంలో గ్రంథాలయాన్ని అప్పటి అధికారులు ,ప్రజా ప్రతినిధులు ఏర్పాటు చేశారు.ఈ గ్రంథాలయంలో 2505కి పైగా నవలలు,వార,మాస పత్రికలు,కాంపిటీషన్ పుస్తకాలు,విజేత కాంపిటీషన్స్, స్వాతి వార పత్రికలు,మరో ఆరు దినపత్రికలు కొనసాగుతున్నాయి.ప్రతి రోజు గ్రంథాలయంలో పాఠకుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ ఈ గ్రంథాలయాన్ని పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు, ఈ గ్రంథాలయ భవనం శిధిలావస్థకు చేరుకుంది.ప్రతి రోజు పుస్తకాలు,పత్రికలు పఠనం చేస్తున్న పాఠకులపై గ్రంథాలయ భవనం పై పెచ్చులు ఊడి పడటంతో పాఠకులు భయబ్రాంతులకు గురవుతున్నారు.అంతేకాకుండా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న లైబ్రేరియన్ బదిలీపై వెళ్లడంతో 2019 అక్టోబర్‌నుండి జాజిరెడ్డిగూడెం మండల గ్రంథాలయ లైబ్రేరియన్ దారా శ్రీనివాస్‌కు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించారు. వారానికి ఒకటి రెండు రోజులు హాజరవుతున్నప్పటికీ ఇక్కడ గ్రంథాలయ నిర్వహణ ఔట్సోర్సింగ్ సిబ్బందితోనే కొనసాగుతోంది.నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి గత ప్రభుత్వం నుండి డిఎంఎఫ్‌టి నుండి 15 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయగా, కొంతకాలం కాంట్రాక్టర్ లభించకపోవడంతో ఈ నిర్మాణ పనులు ముందుకు సాగలేదు.తరువాత మరో కాంట్రాక్టర్ కాంట్రాక్ట్ తీసుకొని మధ్యలో వదిలివేయడంతో భవన నిర్మాణ పనులు ఇంకా జాప్యం జరిగింది.ఇటీవల మండలంలోని లాల్‌సింగ్ తండా గ్రామానికి చెందిన మరో కాంట్రాక్టర్ ముందుకొచ్చి కాంట్రాక్ట్ చేపట్టారని సంబందిత అధికారులు తెలిపారు.అయినప్పటికీ ఇంతవరకూ భవన నిర్మాణపనులకు శంకుస్థాపన చేయకపోవడంతో శిధిలావస్థలో ఉన్న భవనంలోనే పాఠకులు ప్రతి రోజు ఇబ్బందులు పడుతుండటం గమనార్హం.అంతేకాకుండా గత రెండు నెలల క్రితం గ్రామానికి చెందిన కొందరు ఆకతాయిలు శిధిలావస్థలో ఉన్న గ్రంథాలయ భవనం తలుపులు పగులగొట్టి గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను చెల్లా చెదురు చేశారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం అయినా శిధిలావస్థలో ఉన్న భవనాన్ని కూల్చివేసి నూతన భవన నిర్మాణం పూర్తి చేసి పాఠకులకు ,ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని పాఠక ప్రజలు కోరుతున్నారు.



# తండాలో మంత్రులు, మురిసిన గిరిజనులు

**నెరవేరిన గిరిజనుల చిరకాల వాంఛ**





**పాలకవీడు మార్చి 14 ప్రభాతవార్త**

కృష్ణపట్ట ప్రాంతమైన పాలకీడు మండలంలోని మారుమూల బెట్టెతండా గ్రామంలో రూ.33.83 కోట్లతో ఎత్తిపోతల పథకం శంకుస్థాపనకు గురువారం సాయంత్రం రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు రావడంతో గిరిజనులు మురిసిపోయారు. సాగర్ ఆయకట్టు ప్రాంతంలోని చివరి భూములు కావడం, సాగునీరు సక్రమంగా అందకపోవడం ఈ ఎత్తిపోతల పథకంతో బెట్టెతండా, సజ్జాపురం, పాఢ్యతండా, కోమటికుంట గ్రామాలలో 2041 ఎకరాలకు సాగునీరందే ఈ పథకం నిర్మాణం పూర్తయితే గిరిజనుల చిరకాల వాంఛ నెరవేరనుంది. మారుమూల ప్రాంతమైన బెట్టెతండాకు హెలికాప్టర్ రావడం, అందులో స్పీకర్, మం త్రులు రావడం గిరిజనులు ఆనందోత్సాహంలో మునిగిపోయారు. స్పీకర్ గడ ్డం ప్రసాద్‌కుమార్, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు గిరిజన భాషలో అభివాదం చేయడం గిరిజనుల్లో ఉత్సాహం రెట్టింపయింది.

# గ్రామాల్లో మౌళిక సదుపాయాల అభివృద్ధికి కృషి

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**

ఆలేరు నియోజకవర్గంలోని గ్రామాల మౌళిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక కృషి చేయనున్నట్లు ప్రభుత్వ విఫ్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఎస్‌బీఎఫ్, ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం ప్రత్యేక కృషి చేస్తుందని అన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తూ వారి స్వయం సమృద్ధికి ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం ప్రత్యేక శ్రద్ధ వహించి హామీల అమలుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సాగు నీటి కల్పన కోసం మండలంలో ఎస్బీఎఫ్ నిధులతో బోర్లు వేయించినట్లు వివరించారు. 10వ తరగతి విద్యార్థులు పరీక్షలకు మనోధైర్యంతో సంసిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం, జడ్పీటీసీ కే.నరేందర్‌గుప్త, ఎంపీడీవో నిరంజన్‌వలీ, తహసిల్దార్ రవికుమార్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాసా లక్ష్మారెడ్డి, డీఎల్‌డీఏ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# శిక్షణ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**భువనగిరి ప్రభాతవార్త:**

డిఎస్సి పరీక్షలకు సిద్ధమవుతున్న ఎస్సి అభ్యర్థులకు నల్లగొండలో ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో రెండు నెలల పాటు ఉచిత వసతిలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని నల్లగొండ జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి ఎల్.శ్రీనివాస్ తెలిపారు. నల్లగొండ, యాదాద్రి-భువనగిరి జిల్లాలకు సంబంధించి 100 మంది అభ్యర్థులను టిటిసి, బిఈడీతో పాటు టెట్‌తో అర్హత సాధించిన వారికి మెరిట్ ఆధారంగా 100 మందిని ఎంపిక చేసి వారికి రెండు నెలలపాటు ఉచిత వసతితో పాటు శిక్షణ ఇవ్వన్నుట్లు ఆయన తెలిపారు. నల్గొండ, యదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని, శిక్షణ ఏప్రిల్ 3 నుంచి మొదలై జూన్ 2న ముగుస్తుందని, అర్హులైన, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 26వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

# కార్పొరేషన్ ఏర్పాటు పట్ల ముదిరాజ్‌ల హర్షం

మిర్యాలగూడ,మార్చి 14 ప్రభాతవార్త

మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి కోల సైదులుముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం ముదిరాజ్ సంఘం సభ్యులతో కలిసి ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులను బిసి-డి నుండి బిసి-ఎ కేటగిరిలోకి మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదారపు మురళి, బంటు సైదులు, బంటు శ్రీనివాస్, కోల రామస్వామి, లింగపల్లి శ్రీనివాస్, మట్టయ్య, కొంక వెంకన్న, కోల వెంకన్న, కొంక శ్రీనివాస్, దుండిగాల ప్రసాద్, యాదగిరి, మామిడాల ఎల్లమ్మ, నక్క శేఖర్, చిన్నఈదయ, మట్టయ్య, రవి, సైదులు, బంటు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు వికలాంగులకు ఉచిత బస్‌పాల పంపిణీ:

లయన్స్‌క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ చైతన్య జనసేవా సంఘం(దివ్యాంగ)వారి సౌజన్యంతో శుక్రవారం వికలాంగులకు ఉచిత బస్‌పాస్‌లు పంపిణీ



చేయనున్నట్లు సంస్థ ప్రతినిధులు కోలా సైదులుముదిరాజ్, రాంబాబు, శంకర్‌నాయక్‌లు గురువారం తెలిపారు. ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో ఉదయం 10 నుండి సాయంత్రం 4గంటల వరకు అందించే ఉచిత పాస్‌ల కోసం దివ్యాంగులు తమ ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని కోరారు.

# నేడు ఉచిత గాలి కుంటువ్యాధి నివారణ టీకాలు

**ఈనెల 15 నుండి ఏప్రిల్ 15 వరకు**

**-మండల పశువైద్యాధికారిణి డాక్టర్ నాయిని దుర్గారమాదేవి**

మిర్యాలగూడ, మార్చి 14 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలంలో ఈనెల 15 నుండి ఏప్రిల్ 15 వరకు అన్ని గ్రామాల్లో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయనున్నట్లు మిర్యాలగూడ మండల పశువైద్యాధికారిణి డాక్టర్ నాయిని దుర్గారమాదేవి తెలిపారు. గురువారం స్థానికంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 15న మండలంలోని గోగువారిగూడెంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 16న అన్నారం, 18న మిర్యాలగూడ టౌన్, తుంగపాడ్, తడకమళ్ళ, 19న మిర్యాలగూడ టౌన్, లావుడితండా, తడకమళ్ల, 20న మిర్యాలగూడ టౌన్, శ్రీనివాస్‌నగర్, దొండవారిగూడెం, 21న మిర్యాలగూడ టౌన్, దుబ్బతండా, దొండవారిగూడెం, 22న మిర్యాలగూడ టౌన్, పొట్టిగానితండా, పచ్చారిగడ్డ, 23న మిర్యాలగూడ టౌన్, కొత్తగూడెం, అలగడప, 25న యాద్గార్‌పల్లి, క్రిష్టాపురం, అలగడప, 26న యాద్గార్‌పల్లి, గూడూరు, సుబ్బారెడ్డిగూడెం, 27న యాద్గార్‌పల్లి, గూడూరు, జాలుబావితండా, 28న కాల్వపల్లి, చిల్లాపురం, అవంతీపురం, 29న కాల్వపల్లి, చిల్లాపురం, బాదలాపురం, 30న కాల్వపల్లి, జప్తివీరప్పగూడెం, ఉట్లపల్లి, ఏప్రిల్-1న వద్దిరగూడెం, జప్తివీరప్పగూడెం, ఉట్లపల్లి, 2న నందిపాడ్, బల్లూనాయక్‌తండా, తక్కెళ్లపాడ్, 3న ఐలాపురం, నాన్యితండా, తక్కెళ్లపాడ్, 5న ఐలాపురం, లక్ష్మీపురం, నర్సింహులగూడెం, 6న ఈదులగూడెం, రుద్రారం, 8న రాంనగర్‌బృందం, రుద్రారం, ముల్కలకాల్వ, 9న చింతపల్లి, మహేశ్వపురం, హట్యాతండా, ముల్కలకాల్వ, 10న చింతపల్లి, మహేశ్వపురం, కొత్తపేట, రాయినిపాలెం, 11న చింతపల్లి, మహేశ్వపురం, ధీరావత్‌తండా, రాయినిపాలెం, 12న వాటర్‌ట్యాంక్‌తండా, బిటితండా, రాయినిపాలెం, 13న గోపనముద్రంతండా, వెంకటాద్రిపాలెం, పానుగోతుతండా, 14న మిర్యాలగూడ టౌన్, వెంకటాద్రిపాలెం, జైత్యాతండా, 15న మిర్యాలగూడ టౌన్, వెంకటాద్రిపాలెం, బండమీదిగూడెం గ్రామాల్లో ఉచితగాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.మండలంలో మూడు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టీమ్-1 ఎడి జాలకంటి వెంకటరెడ్డి, టీమ్-2 డాక్టర్ అనుదీప్, టీమ్-3 డాక్టర్ నాయిని దుర్గారమాదేవిలు వ్యవహరించనున్నారు. వారి వెంట జానిపాషా, శ్రీనివాసులు, నాగరాజు, శ్రీకాంత్, కృష్ణ,సుబాని, మహబూబ్, నారాయణ, నర్సయ్య, వాల్యా, శ్రీను, ప్రవీణ్, డి.శ్రీను, ప్రభాకర్, వెంకటరెడ్డి, సందీప్, వెంకటరెడ్డి, నాగరాజు, అశోక్, విజయేందర్,హరిలు పాల్గొనున్నట్లు తెలిపారు.

# విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, మార్చి 14 ప్రభాతవార్త

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. గురువారం మిర్యాలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నతస్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ తనవంతు సహాయ సహకారం అందిస్తానన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో




పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ రవినాయక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం

నేరేడుచర్లటౌన్ మార్చి 14 ప్రభాతవార్త

జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని నేరేడుచర్లలో గురువారం జనసేన పార్టీ ఇంఛార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సరికొప్పుల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే ఆంధ్రప్రదేశ్ ఎన్నికలలో జనసేన కూటమి ఖచ్చితంగా విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. నీతి నిజాయితీ కలిగిన నాయకుడు పవన్‌కళ్యాణ్ 10 సంవత్సరాల నుంచి పార్టీని కష్టపడి ముందుకు తీసుకువెళుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీనాయకులు కొమరాజు శ్రీను, నాగచారి, వాసునాయుడు, అనిల్‌నాయుడు, రాకేష్, పవన్ కళ్యాణ్, అంజి, యశ్వంత్ జనసైనికులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త



# చిరుధాన్యాల వినియోగంపై అవగాహన

త్రిపురారం,14మార్చి,ప్రభాతవార్త:



గర్భిణీ స్త్రీలు,బాలింతలు,చిన్నారుల్లో రక్తహీనతను తొలగించి బలవర్ధకమైన పోషక విలువలతో కూడిన చిరు ధాన్యాలను విరివిగా వినియోగించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్‌లు ఫరీదాబేగం, నాగమణిలు అన్నారు.పోషణ్ పక్షోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని 1వ అంగన్వాడీ కేంద్రం,మాటూరు గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాలలో వారు మాట్లాడుతూ అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవడంతోపాటు ప్రీ స్కూలుకు పిల్లలను పంపాలన్నారు. పూర్వ ప్రాథమిక విద్యలో పాఠశాల వాతావరణం,అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం,తదితర అంశాలను అందిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మంగమ్మ,ఎల్లేశ్వరి,అరుణ,నీలాబాయి,లబ్దిదారులు ,తదితరులు ఉన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణ..నేరాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**-మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ నరేష్**

మిర్యాలగూడ, మార్చి 14 ప్రభాతవార్త



శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలను అరికట్టేందుకు ప్రజలు, ప్రజా ప్రతి నిధులందరూ సహకరించాలని మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ కె.నరేష్ అన్నారు. గురువారం గ్రామీణ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన భూపతి సతీష్‌వర్మ నల్లగొండ విఆర్‌కు వెళ్లగా ఆయన స్థానంలో మాడ్గులపల్లి ఎస్ఐగా పనిచేసి బదిలీపై వచ్చినట్లు తెలిపారు. పోలీస్‌శాఖ ఆదేశాలు, ఉన్నతాధికారుల సూచనల మేరకు మండల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానన్నారు. సమస్యలపై ప్రజలు నేరుగా సంప్రదించాలని కోరారు. ఎస్ఐ నరేష్‌కు మర్యాదపూర్వకంగా ఎఎస్ఐలు ఉమాపతిరావు, రాములునాయక్, హెడ్‌కానిస్టేబుల్ బిటినాయక్, కానిస్టేబుళ్లు గద్దం అరుణ, ఉష, సిబ్బంది జాని,స్వర్ణలతలు స్వాగతం పలికారు.

# వడ్డెర కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ వడ్డెర కులస్తులకు వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ వడ్డెరల సంగం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మా వడ్డెర కులస్తులను ఆదుకోవాలని, అలాగే ప్రత్యేక రిజర్వేషన్‌లను ఏర్పాటు చేయాలని, అన్ని కులాలకు ఇచ్చిన విధంగా మా వడ్డరుల కులానికి కార్పొరేషన్ తక్షణమే ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడలకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చిన పార్టీలకే మద్దతు



**ఆత్మకూర్(ఎస్),14మార్చి,ప్రభాతవార్త:**
రాజకీయ పార్టీలు జనాభా దామాషా ప్రకారం గౌడలకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వకుండా అణగదొక్కాలని చూస్తున్నాయని,వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో గౌడలకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చిన పార్టీలకే మద్దతు ఇవ్వాలని గౌడ జన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎలికట్ట విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు.గురువారం మండల కేంద్రంలోని నెమ్మికల్‌లో జనరల్ బాడి సమావేశం నిర్వహించారు.కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత కొంతకాలంగా రాజకీయ పార్టీలు గౌడలకు ప్రాధాన్యతను ఇవ్వకుండా అణగదొక్కుతూ ఒకటి రెండు సీట్లు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు జనాభా దామాషా ప్రకారం గౌడలకు సీట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో గౌడలకు ఏ పార్టీ టికెట్ ఇచ్చినా గెలిపించుకోవాలన్నారు.గౌడలంతా ఐకమత్యంతో హక్కుల సాధనకోసం మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు కార్యాల శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర నాయకులు బిక్కి బుచ్చయ్యగౌడ్, చిత్తలూరి నారాయణగౌడ్, దంతూరి సోమన్న ,బూర సైదులుగౌడ్, గునిగంటి భిక్షం,మారగాని మారయ్య,సతీష్,తిరుమలేష్,లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మందుల



**నూతనకల్,14మార్చి,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పెదనెమిల గ్రామంలో ఎస్‌డిఎఫ్ నిధులనుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 32 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రహరీగోడ,అదనపు తరగతి గదికి, దిర్శనపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 22 లక్షల వ్యయంతో రెండు అదనపు తరగతి గదుల నిర్మాణానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ గురువారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించి నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే పథకాలను వర్తింపజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి,వివేక్‌రెడినడ, మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి,తుంగతుర్తి మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, ఎంపిటిసి సురకంటి జానమ్మ యాదగిరిరెడ్డి,మండల విద్యాధికారి రాములు నాయక్, మాజి సర్పంచ్ మరాటి రామస్వామిచ గ్రామశాఖ అధ్యక్షులు మస్కాపురం వెంకన్న, పాండవుల లింగన్న,నాయకులు యాస సోమిరెడ్డి,మల్లారెడ్డి, సోమిరెడ్డిఐతరాజు మధు, చిప్పలపల్లి రాంబాబు, రాచకొండ అయోధ్య, పిల్లలమర్రి అశోక్,మల్లారెడ్డి, పసుల యాదగిరి, నారగాని యాకస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్‌లు ఏర్పాటు చేయడం హర్షనీయం



**నాగారం, మార్చి 14, ప్రభాతవార్త:-**
రాష్ట్రంలో అన్ని కులాల వారికి కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం హర్షనీయమని ఫణిగిరి గ్రామ కాంగ్రెస్ నాయకులు గోడిశాల అనిల్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని కులాలను గుర్తించి కార్పొరేషన్తను ఏర్పాటు చేసిందని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇప్పటివరకు ఐదు గ్యారంటీలను అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం ప్రజా పాలన ఫ్రభుత్వమని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ప్రజలకు ఇచ్చిన హామీలను నెవేర్చి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్నాడని ఆయన తెలిపారు. అనతికాలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల అభిమానాన్ని చూడ గోరారని పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో విజయం సాధంచడం ఖాయమని ఆయన అన్నారు.

# పేదల పాలిట కళ్యాణ లక్ష్మి పథకం ఓ వరం

## - ఎమ్మెల్యే మందుల సామెల్

**నాగారం, మార్చి 14, ప్రభాతవార్త:-**



కళ్యాణ లక్ష్మి పథకం పేదల పాలిట ఓ వరం లాంటిదని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. గురువారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడిన తర్వాత ఒక లక్షతో పాటు అర తులం బంగారాన్ని ప్రకటించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నే రేణుక, లక్ష్మీ నరసింహా తాసిల్దార్ శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# తరగతి గదులకు శంకుస్థాపన

**తిరుమలగిరి, మార్చి 14, ప్రభాతవార్త:-**
తిరుమలగిరి మండల పరిధిలో అనంతరం మోడల్ స్కూల్లో అదనపు తరగతి గదుల తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ గురువారం నాడు 13 లక్షల 50 వేలుతో ముంజూరైన పనులను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫ్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి ముందుంటుందన్నారు. ప్రభుత్వ బడులలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం నాణ్యమైన విద్యను అందించి పేద విధ్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపల్ వేముల బాలరాజు, నాయకులు ఎల్సోజు నరేష్ సుంకరి జనార్ధన్ జమ్మిలాల్ మరియు తదితరులు పాల్గొన్నారు.




# సూర్యాపేట వార్త

# మహా శివరాత్రి మేళ్లచెరువు జాతరకు రూ.38 లక్షల 89వేలు రాబడి

## కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి

**మేళ్లచెరువు మార్చి 14 ప్రభాతవార్త**
స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం జరిగిన ధర్మకర్తల సమావేశంలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి మాట్లాడుతూ మహా శివరాత్రి శివపార్వతుల కళ్యాణ బ్రహ్మోత్సవ తిరునాళ్ల జాతర ముగింపు సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన అన్ని కానుకలహుండీలను లెక్కింపు చేయగా రూ.10 లక్షల 48వేల 012లు కానుకలు వచ్చాయని, దుకాణములు, తైబజార్, దర్శనం టిక్కెట్లు, కొబ్బరికాయలపాట, లడ్డుప్రసా దముల పాట అన్ని కలిపి రూ.28 లక్షల 41వేయి 877లు వచ్చాయని, హుండీ రాబడితో కలిపి మొత్తం మీద దేవాలయమునకు రూ.38 లక్షల 89వేలు 889 లు రాబడి వచ్చాయని, రాబడి లెక్కలను వివరించారు. ఈ సమావేశంలో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, ఓరుగంటి నర్సింహారావు, కమతం శ్రీనివాసరావు, గుగులోతు పద్మ, మామిడి గణేష్, చాగంరెడ్డి గోవిందరెడ్డి, కర్నాటి సత్యనారాయణరెడ్డి, పందిరి నాగిరెడ్డి, భావ న వెంకటేశ్వరరావు, పసుపులేటి శంభయ్య, ఉన్నూరు వెంకటేశ్వర్లు, చినపంగు చినబాబు, సుంకరబోయిన చందర్‌రావు, ఉప్పతల శంకర్, కూన్‌రెడ్డి, కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు ప్రజా ప్రతినిధులు, జాతర కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణి

**మోతె,14మార్చి,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని నామవరం ఉన్నత పాఠశాలలో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం సుదాకర్ పివిసి సహకారంతో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బిఎల్‌ఎన్ చారి మాట్లాడుతూ అక్షర ఫౌండేషన్ సేవలు అభినందనీయం అన్నారు.సామాజిక సేవల కార్యక్రమంలో ఫౌండేషన్ ముందుంటుందని కొనియాడారు.అనంతరం పాఠశాలలో ఫేర్వెల్ పార్టీ ఘనంగా నిర్వహించారు.

# విధ్యుత్ షాక్‌తో చనిపోయిన కేసులో ముగ్గురికి రిమాండ్

**నాగారం, మార్చి 14, ప్రభాతవార్త:-**
విధ్యుత్ షాక్‌తో చనిపోయిన కేసులో ముగ్గురు వ్యక్తులను రిమాండ్ చేసినట్లు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు. వివరాలలోకి వెళ్ళితే నాగారం మండలంలోని మాచిరెడ్డిపల్లే గ్రామంలో తేది. 26.02.2024 రోజున మట్టగజం అవిలయ్య తండ్రి పెద్ద బిక్షమయ్య తన పొలంలోని పెట్టినటువంటి కరెంట్ వైర్లకు తగిలి చనిపోయాడు. అతని భార్య మట్టగజం పద్ద ఫీర్యాది మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు. ఇట్టి కేసులో అనుమానితులుగా ఉన్న అతని తమ్ముడు మట్టగజం మల్లయ్య మరియు అతని రెండవ కుమారుడు మట్టగజం లక్ష్మణ్ మరియు అదే గ్రామానికి చెందిన బందువు అయినటువంటి మట్టగజం సాయికుమార్‌లను పోలీస్‌లు విచారించగా, మృతుడు మట్టగజం అవిలయ్యకు మరియు అనుమానితుడిగా ఉన్న మట్టగజం మల్లయ్యకి గత 10 సంవత్సరాల నుండి భూములు, బోర్లు మరియు ఇంటి స్థలం విషయాలలో గొడవలు జరుగుతండగా, అట్టి గొడవలు మనస్సులో పెట్టుకొని, అట్టి ముగ్గరు వ్యక్తులు మట్టగజం అవిలయ్యని చంపాలని అనుకోని పథకం ప్రకారం, అవిలయ్య కరెంట్ మోటార్ వద్ద స్టార్టర్ బాక్సుకి వచ్చే సర్వీస్ వైర్లకి, విధ్యుత్ వైర్లు అమర్చి అక్కడ పెట్టగా, మృతుడు వారు పెట్టిన విధ్యుత్ వైర్తకి తగిలి చనిపోయాడు అని విచారణలో తెలపడంతో, అట్టి ముగ్గరి వ్యక్తులను పోలీస్ వారు రిమాండ్‌కి తరలించినారు అని నాగారం సర్కిల్ సిఐ రఘువీర్ రెడ్డి మరియు ఎస్సై పి.వెంకట్ రెడ్డి తెలిపినారు.

# ఆర్యవైశ్యుల చిరకాల స్వప్నం నెరవేరింది

### కృతజ్ఞతలు చెబుతూ రాజాపేటలో పాలాభిషేకం

రాజాపేట ప్రభాతవార్త: ఆర్యవైశ్యుల చిరకాల స్వప్నం కార్పొరేషన్ ఏర్పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో సంతోషంగా ఉందని తెలుపుతూ గురువారం రాజాపేట మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. రాజాపేటలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. మొదటగా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ధి లింగం పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేశారు. మాసభ ఆర్యవైశ్య మహిళా విభాగం కోశాధికారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ అధికా ప్రతినిధి కల్వ సుజాత పట్టుదల, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య కృషి వల్ల కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ అధికార ప్రతినిధి కల్వ సుజాతల ఫోటోలకు రాజాపేట మండల ఆర్యవైశ్యులు పాలతో అభిషేకం నిర్వహించారు. కృతజ్ఞతలు చెప్పారు. కార్పొరేషన్ ఏర్పాటుతోపాటు ఆర్యవైశ్యుల సంక్షేమం, రాజకీయంగా ప్రత్యేక ప్రాధాన్యతలు అందిస్తూ పూర్తి ప్రోత్సాహం



అందిస్తానని బీర్ల ఐలయ్య హామీ ఇవ్వడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కల్వ సుజాత నాయకత్వంలో ఆర్యవైశ్య సంఘం ముందుకు సాగనుందని అన్నారు. రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ధి లింగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, మాజీ ఉపసర్పంచ్ బెజగం రాజేశ్వర్, బిజ్జాల వెంకట్ లింగం, ఇమ్మడి శ్రీనివాసులు, మొలుగు సోమలింగం, నంగునూరు రాజేశ్వర్, గుండ్ల పెంటయ్య, అత్తవెల్లి శ్రీకాంత్, బుస్సా వెంకటేశం, పెద్ది సంతోష్ కుమార్, మార్త జగదీశ్వర్, ఇమ్మడి శ్రీనివాసులు, బెజగం నాగభూషణం, ఉప్పల శ్రీనివాసులు, గంగిశెట్టి రాజు, పుల్లూరు శ్రీనివాసులు, రాజాపేట మండల యువజన విభాగం అధ్యక్షులు ు రాజు, నాళ్ల శేఖర్, బెజిగంరాయణ, నంగునూరు సోమయ్య, మొలుగు చంద్రం పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం పట్ల రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంటయ్య గౌడ్, యువజన విభాగం నాయకులు బల్ల యాదేశ్, నమిల కేదారి, ఆడేపు శ్రీశైలం, రాజాపేట పట్టణ అధ్యక్షులు ఐరెని నవీన్‌కుమార్ తదితరులు సంతోషం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యుల క్షేమం కోరుతూ వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తున్నది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు.

# జిల్లాలో 60వేల ఎకరాలకు పైగా ఎండిపోయిన పంట పొలాలు

### -సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త: జిల్లాలో 60వేల ఎకరాలకు పైగా పంట పొలాలు ఎండిపోయాయని ఎండిన పంటలకు ఎకరానికి రూ.30వేల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆత్మకూరు మండలంలోని కూరెళ్ల గ్రామంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎండిపోయిన పంట పొలాలను రైతులతో కలిసి కల్లూరి మల్లేశం పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితులను ప్రభుత్వం ముందస్తుగా అంచనా వేసి రైతులకు వేయాల్సిన పంటలపై సలహాలు సూచనలు ఇవ్వడంలో లోపం ఉన్నదని, ప్రతిమ్నాయ మార్గాలను ప్రభుత్వం చూపించాల్సిన బాధ్యత ఉన్న రైతులకు విస్మరించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వేవముల




బిక్షం, సిపిఎం సీనియర్ నాయకులు బాషబోయిన రాములు, శాఖ సహాయ కార్యదర్శి పొన్నం రాజమల్లు, రైతులు పుప్పాల బిక్షం, హనుమంతుల లక్ష్మి, నాయకులు నార్కట్ పల్లి సోమయ్య, ఎరుకుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నవకలశారాధనలతో మూడోరోజు సాగిన పూజలు

రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండలం రేణిగుంట గ్రామ రెవెన్యూ పరిధిలో నిర్మించిన సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నూతన ఆలయ పూర్ణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా గురువారం మూడో రోజు విశేష పూజలు జరిగాయి. సంకల్పం, విశ్వక్సేనారాధన, అభ్యాదయక పుణ్యాహావాచనం, ప్రతిష్టాధికార పరిషత్, సత్తా నవ కళాశారాధనలు, వాస్తు పూజ, అగ్ని ప్రతిష్టాపనలు, ప్రధాన ప్రాయశ్చిత్త హోమములు, గోపూజ, లక్ష్మీ మోచనం, ప్రధాన హోమములు, నవ కలశ అభ్యక్షుణ, సప్త కలశ స్థాపనం, పంచగ వ్యర్చన, పంచగా వ్యాధివాసం, ప్రధాన హోమములు అర్చన తీర్థ ప్రసాద వితరణ సాయంత్రం సంకల్ప స్వస్థి వాచకములు త్రిశూడా సంకల స్మ ఆసాధన సాయంకాలర్చన ప్రధాన హోమములో చతుర్వే పారాయణం దిగ్దేవతే బలిప్రద, ఆశీర్వచనం తీర్థ ప్రసాద వినియోగాలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజల్లో ట్రస్ట్ సభ్యులు కుంభాల శోభారాణి ఎల్లారెడ్డి, సూది రెడ్డి కళావతి నాగిరెడ్డి, కూర కళ్యాణి



బద్రీనాథ్, వట్టం మంజుల రాఘవేంద్ర, సమ్మెట వెంకట రాజేశ్వరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. 15వ తేదీ శుక్రవారం విశేష పూజలతో పాటు త్రిష కలశారాధన, ఆవనాల అర్చన కార్యక్రమాలు ఉంటాయని ట్రస్ట్ సభ్యులు చెప్పారు. అధిక సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొవాలని కోరారు.

# రఘునాధపురంలో రేవంత్ రెడ్డికి, బీర్లకి పాలాభిషేకం చేసిన పద్మశాలి సంఘం

రాజాపేట ప్రభాతవార్త: పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యల చిత్రపటాలకు గురువారం పద్మశాలి సంఘం భవనంలో పాలాభిషేకం చేసారు. పద్మశాలి కుల బంధువులు, ప్రత్యేకంగా పద్మశాలిలకు ఎనలేని గుర్తించి ఇచ్చినటువంటి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకిరఘునాధపురం పద్మాశాలి కుల బంధువులు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.



## యాద్రాద్రి భువనగిరి వార్త

యాదగిరిగుట్ట. భువనగిరి, బీబీనగర్, ఆలేరు, రాజపేట, వలిగొండ, తుర్కపల్లి, గుండాల, మెత్కేర్, రామన్నపేట

# కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం


ఆలేరు ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతోఆర్థిక తోడ్పాటు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ఆలేరు మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో స్థానిక మున్నూరు కాపు సంఘం కార్యాలయంలో సంఘం సమావేశంలో హర్షం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని కోరినా పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్ బీసీల్లో, ఇతర కులాలకు కార్పొరేషన్ల ఆమోదం తీసుకోవడం గొప్ప విషయం అన్నారు. సహకార మంత్రివర్గానికి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యెలుగాల ఆంజనేయులు, ఎలగల స్వామి, మన్నె సంతోష్, ఎలుగల వెంకటేష్, పత్తిరాములు, తోట బాలరాజు, పడాల రాంబాబు, పంతం కృష్ణ, సోమిశెట్టి చిన్న, ఎలుగల పాపయ్య, గాండ్ల రమేష్, జంగిడి యాదగిరి, మణికొండ సత్యనారాయణ, మణికొండ బాలరాజ, వెలుగల జగన్, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అడిషనల్ కలెక్టర్‌గా విధుల్లో చేరిన పి.బెన్ షాలోం

గుండాల/భువనగిరి ప్రభాతవార్త:



జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ పి.బెన్‌షాలోం రెవెన్యూ అడిషనల్ కలెక్టర్‌గా గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కే.ఝుండేను కలెక్టర్ ఛాంబర్‌లో రెవెవ్యూ అడిషనల్ కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిశారు.

# పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు

గుండాల/భువనగిరి ప్రభాతవార్త: కేంద్ర సంస్థ అయిన ఎన్ ఎడిసిపి ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా రేపటి జిల్లా వ్యాప్తంగా నేటి నుంచి నెలరోజుల పాటు అన్ని గ్రామాలలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా పశు వైద్యాఇకారి డాక్టర్ సదానందం తెలిపారు. పశు వద్యైశాఖ సిబ్బంది ప్రతి మండలంలో 3-4 బృందాలుగా ఏర్పడి జిల్లాలో ఉన్న లక్షన్నర ఆవు జాతి, గేదే జాతి పశువులన్నింటికి టీకాలు వేస్తారిన, జిల్లాలోని పాడి పశువుల యజమానులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రోగ్రాంలో ప్రతి పశువుకు ఒక గుర్తింపు నంబర్ ఇవ్వటమే కాకుండా యాజమాని వివరాలు, టీకాల ఇచ్చిన వివరాలు అన్ని ఆన్‌లైన్లఓ నమోదు చేయడం జరుగుతుందన్నారు.

# ఆర్యవైశ్యులకు కార్పోరేషన్ ప్రకటించడం పట్ల హర్షం

## సిఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ చిత్రపటాలకు పాలాభిషేకం

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 14 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆర్యవైశ్యులకు కార్పోరేషన్ ఏర్పాటు చేయడంపట్ల పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ సిఎం రేవంత్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దశాబ్దాల ఆర్యవైశ్యుల కోరిక కార్పోరేషన్ ఏర్పాటు తో నెరవేరిందన్నారు. కార్పోరేషన్ ఏర్పాటు వల్ల ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో బలోపేతం కావడానికి అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ కార్పోరేషన్‌కు నిధులు విడుదల చేసి ఆర్యవైశ్యులకు చేయూతనందించాలని, పేదఆర్యవైశ్యులకు ప్రభుత్వ పథకాలలో అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మాశెట్టి అనంతరాములు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఒరుగంటి



నర్సింహారావు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పొలిశెట్టి లక్ష్మీనరసింహారావు, కార్యదర్శి సింగిరికొండ శ్రీనివాస్, 4వ వార్డ్ కౌన్సిలర్ ఒరుగంటి నాగేశ్వరరావు, గెల్లి విద్యాసాగర్, మట్టపల్లి వెంకటనారాయణ, ఉప్పల రమేష్, మైలవరం నాగేశ్వరరావు, జూలకంటి సత్యనారాయణ, చేపూరి అనంతరాములు, నీరుమళ్ల నర్సింహారావు, ఉప్పాల వెంకటేశ్వర్లు, పారేపల్లి సత్యనారాయణ, మాశెట్టి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

## - సిఐ చరమందరాజు

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 14 ప్రభాతవార్త*

విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత స్థానాలకు చేరాలని హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు అన్నారు. దీనా ఫౌండేషన్ ఛారిటబుల్ ట్రస్ట్ హెల్పింగ్ హ్యాండ్ మినిస్ట్రీస్ ఇండియా స్వచ్ఛందసేవ సంస్థ తరపున ప్రభుత్వ బాలికల, బాలుర ఉన్నతపాఠశాల 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు బహుకరించి మాట్లాడారు. జీవితంలో చదువు చాలా ప్రాముఖ్యమైందని, విద్యార్థులు మంచిగా చదివి పరీక్షలురాసి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. దీనా ఫౌండేషన్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గుండు సామ్యేల్ మాట్లాడుతూ ఉన్నత విద్య అభ్యసించాలకునే అర్హులైన విద్యార్థులకు త్వరలో స్కాలర్‌షిప్స్ అందిస్తామని, అనారోగ్య సమస్యలతోఇబ్బంది పడుతున్న



పిల్లలకు సహాయం అందివ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో సంస్థ సభ్యులు, చైర్మన్ అండ్ ట్రస్ట్ గుండు సామ్యూల్, గుండు రిబ్కా, కమిటి సభ్యులు పెండెం సందీప్, స్కూల్ హెడ్ మాస్టర్స్ జయవాణిదేవి, లతీఫ్, టీచర్స్ ప్రభాకర్‌రావు, శ్రీనివాస్, శ్రీదేవి, ప్రసాద్, విజయలక్ష్మి, శైలజ, ఆసామ్మ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

*నేరేడుచర్లటౌన్ మార్చి 14 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలోని అన్ని గ్రామాలలో ఆవులు, గేదెలు, మరియు వాటి 3నెలల వయసుపైబడిన దూడలకు ఈనెల 15 నుండి ఏప్రిల్ 24 వరకు సామూహిక ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్య క్రమం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పశువైద్యాధికారి రవినాయక్ గురువారం తెలిపారు. మండలంలో 8,500 పశువులకు టీకాలు వేయనున్నట్లు పేర్కొన్నారు. నేరేడుచర్ల మండల పశువైద్య సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి ఆయా గ్రామాలలో టీకాలు వేయనున్నట్లు ఆయా గ్రామాలలో ఈ తేదీలలో బృందాలు పర్యటించనున్నట్లు తెలిపారు. ఈనెల 15, 16, 17, 18 తేదీలలో పెంచికల్‌దిన్నలో, 19, 20తేదీలలో చిల్లేపల్లి, 21, 22, 23 తేదీలలో బోడల్‌దిన్నె, 24న యల్లారం, 26, 27 తేదీలలో దాచారం, 28, 29 తేదీలలో మేడారం, 30 మార్చి, 1 ఏప్రిల్‌న క కల్లూరు గ్రామంలో, ఏప్రిల్ 2, 3, 4 తేదీలలో వైకుంఠాపురం, జానల్‌దిన్నె, ఏప్రిల్ 5, 6 తేదీలలో ఫతేపురం , బక్కయ్యగూడెం, ఏప్రిల్ 8, 10 తేదీలలోముకుందాపురం, బూర్గులతండా గ్రామంలో, ఏప్రిల్ 12, 13, 14, 15 తేదీలలో దిర్శించర్ల, రోళ్లవారిగూడెంలలో, ఏప్రిల్ 16, 18 సోమారం, ఏప్రిల్ 19, 20 తేదీలలో కందులవారిగూడెం, పులగంబండతండా గ్రామాలలో వేయనున్నట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సోమప్పలో శివరాత్రి ఆదాయం రూ.1.61 లక్షలు

*నేరేడుచర్లటౌన్ మార్చి 14 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం సోమవరం గ్రామపంచాయితీపరిధిలోని చారిత్రాత్మక సోమప్ప దేవాలయంలో శివరాత్రి ఉత్సవాల సందర్భంగా రూ.16,1,080 ఆదాయం సమకూరినట్లు ఆలయ కమిటి చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ తెలిపారు. సోమప్ప దేవాలయం ఆవరణలో గురువారం హుండీ లెక్కింపు జరిపారు. హుండీ ద్వారా రూ.103,913ల హుండి ఆదాయం, దర్శనం టికెట్లు, అభిషేకముల ద్వారా రూ.57155.00లు, మొత్తం రూ.16,1,080లు ఆదాయం సమకూరినట్లు తెలిపారు. హుండీ లెక్కింపులో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ నల్లగొండ నిఖిల్, మేనేజర్ మృత్యుంజయశాస్త్రి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసమూర్తి, వైస్ చైర్మన్ లొడంగి లక్ష్మయ్య, పగిడిమర్రి సోమయ్య, పెండెం సైదులు, మాలోతు బాలామణి, సోమవారం గ్రామశాఖ అధ్యక్షులు ప్రవీణ్, మాజీ చైర్మన్ కృష్ణారావు, మండల ప్రధాన కార్యదర్శి అజయ్, కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్, యూత్ అధ్యక్షులు రవి, బుజ్జయ్య, ఎస్‌కె.రహీం, ఎస్‌కె.పాండుమియా, పాల్వాయి గోపాలకృష్ణ, పెదపంగ విజయ్, మనయ్య, ప్రకాశం, సత్తార్, వెంకన్న, దండ సంజీవరెడ్డి, నయిమొద్దీన్, సైదులు, గ్రామపంచాయితీ సిబ్బంది కాటయ్య, నాగయ్య, మట్టయ్య తదితరులుపాల్గొన్నారు.

# దిర్శించర్ల అంగన్వాడిలో పోషణ

*నేరేడుచర్లటౌన్ మార్చి 14 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం దిర్శించర్లలో 3వ అంగన్వాడి కేంద్రంలో గురువారం పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారం గురించి, పౌష్టికాహారం లోపం నివారించాలని, ప్రజలకు, పిల్లలకు, బాలింతలకు వివరించారు. ఈ కార్య క్రమంలో ఆశవర్కర్ శోభ, అంగన్వాడి టీచర్స్ ఎలిజబెత్, రమణ, చంద్రకళ తదితరులు పాల్గొనా న్నరు.






# క్రీడలు జీవితంలో ఒక దినచర్యగా మార్చుకోవాలి

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 14 ప్రభాతవార్త*



క్రీడలు జీవితంలో ఒక దినచర్యగా మార్చుకోవాలని శారీరక ధారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని సిఐ చరమందరాజు అన్నారు. పట్టణంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని హుజూర్‌నగర్ బ్యాడ్మింటన్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీలలో విజయం సాధించిన క్రీడాకారులకు మున్సిపల్ చైర్మన్‌గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డిలతో కలిసి బహుమతులు అందజేసి మాట్లాడారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకొని వాటిలో పాల్గొంటుదుర్వసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని క్రీడాకారులు మునిసిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లను ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ రాధాకృష్ణమూర్తి, ఎడ్ల విజయ్, వేముల నాగరాజు, సులువు చంద్రశేఖర్, క్రీడాకారులు సంపత్, శ్రీనివాస్, కిశోర్, ఉదయ్, రామకృష్ణారెడ్డి, సురేష్, అవినాష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కల్మెటతండాలో వైద్య శిబిరం

*పాలకవీడు మార్చి 14 ప్రభాతవార్త*



పాలకవీడు మండలం కల్మెటతండాలో గిరిజనులు జ్వరాల బారిన పడగా గురువారం జిల్లా మలేరియా ప్రోగ్రామ్ ఆఫీసర్ సాహితి ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. తండాలోని గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. గ్రామంలో పారిశుద్ధ్యం లోపం వల్లనే జ్వరాలు వ్యాపిస్తాయని పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ సాహితి సూచించారు. ఈ వైద్యశిబిరంలో నేరేడుచర్ల ప్రాథమిక వైద్యాధికారి పున్న నాగిని, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్, సూపర్‌వైజర్ శ్యాంసుందర్‌రెడ్డి, వైద్య ఆరోగ్య సిబ్బంది రమ్య, అంజలి, రచన తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక

*నేరేడుచర్లటౌన్ మార్చి 14 ప్రభాతవార్త*

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో 1.4.22 నుండి 31.3.23 వరకు నిర్వహించిన పనులపై ఈనెల 15న నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయఆవరణలో ఉదయం 10గం.లకు సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో డి.సోమసుందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలలో తనిఖీ బృందాలు జనవరి 3నుండి 13 వరకు ఉపాది హామీ పథకం కింద జరిగిన పనులపై తనిఖీలు నిర్వహించినట్లు ఎండివో తెలిపారు.




## లింగ బలిజ కార్పొరేషన్ ఏర్పాటుకు హర్షం

తిరుమలగిరి, మార్చి 14, (ప్రభాతవార్త):-
వీరశైవ లింగాయత్ లింగ బలిజ ఫైనాన్షియల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , ముఖ్యంగా దీనికి ముందుండి సహకరించిన వీరశైవ లింగాయత్ ముద్దు బిడ్డ సురేష్ షెట్కర్‌కి, తిరుమలగిరి మండల వీరశైవ లింగాయత్ లింగ బలిజల తరఫున హృదయ పూర్వక ధన్యవాదములు మరియు కృతజ్ఞతలు తెలుపుతూ గురువారం నాడు ముఖ్యమంత్రి, మంత్రి స్థానిక ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండలం బలిజ సంఘం జిల్లా అధ్యక్షులు ఆరాని సోమరాజు, మండల అధ్యక్షులు స్వాతి సోమేశ్వర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## 6వ పూసిన వారోత్సవాలు

తిరుమలగిరి, మార్చి 14, (ప్రభాతవార్త):-
తిరుమలగిరి మండలంలో తొండ అంగన్వాడి సెంటర్లో ఆరవ పోషణ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పోషణ భీ పడాయి భీ (పిబిపిబి) నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ తుంగతుర్తి ప్రాజెక్టు అధికారి సిడిపిఓ సాయి గీత ముఖ్య హాజరై ఆతమె మాట్లాడుతూ పూర్వప్రారంభ విద్య (ఇసిసిఈ)మరియు లెర్నింగ్ కార్నర్స్ పై తల్లులకు అవగాహన మరియు చిరు ధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమం ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రతి తల్లులకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎమ్.డి.కైరునిసా పోషణ్ అభియాన్ సిబ్బంది శివశంకర్ చారి మరియు ఏఎన్ఎమ్ సిబ్బంది మాధవి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మంజుల అశిని హేమలత, అంగన్వాడి ఆయా సోమనర్సమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు.



## మారోజు వీరన్న స్ఫూర్తితో చట్ట సభల్లో బీసీల వాటాను సాధిద్దాం

### -170కిలోమీటర్లు పాదయాత్ర పూర్తిచేసి కరివిరాల కొత్తగూడెం చేరిన బీసీ మహా పాదయాత్ర

తుంగతుర్తి,మార్చి 14 (ప్రభాతవార్త):
కుల, వర్గ నిర్మూలన పోరాట యోధుడు, మలిదశ తెలంగాణ ఉద్యమ ప్రారంభకుడు, తెలంగాణ మహాసభ, ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకుడు, సామాజిక న్యాయ పోరాట పితామహుడు కా మ్రేడ్ మారోజు వీరన్న స్ఫూర్తితో చట్ట సభల్లో బీసీలకు వాటా సాధిద్దామని ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్, వైస్ చైర్మన్లు వెలుగు వనిత, పటేల్ వనజ, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు పిలుపునిచ్చారు. చట్ట సభలో బీసీ వాట సాధన కోసం ఈ నెల 1వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రారంభమైన మహాపాదయాత్ర 170 కిలోమీటర్లు పూర్తి చేసుకుని గురువారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెలుగుపల్లి మీదుగా మారోజు వీరన్న జన్మస్థలం కరివిరాల కొత్తగూడెం చేరుకుంది. వీరన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాలర్పించి మాట్లాడారు. సకల సామాజిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం అన్ని రకాల అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణం కోసం ప్రాణ త్యాగం చేసిన మారోజు వీరన్న ఆశయాల స్ఫూర్తితో చట్టసభల్లో బీసీ సాధిస్తామని అన్నారు. తరతరాలుగా అధిపత్య వర్గాల అణచివేతకు గురై చెల్లాచెదురైన బీసీ సమాజాన్ని చైతన్యపర్చి ఐక్యం చేయడం కోసమే పండుగ సాయన్న ముదిరాజ్ నుండి సర్దార్ సర్వాయి పాపన్న వరకు 400కిలోమీటర్ల మొదటి దశకు పాదయాత్రను చేస్తామని అన్నారు. పార్లమెంటు ఎన్నికల తరువాత ఈ బీసీ దండయాత్ర ఖిళాషాపూర్ నుండి డిల్లీ లాల్ ఖిల్లా కొనసాగుతుందని అన్నారు. పార్టీలతీతంగా అన్ని పార్టీలు, అన్ని సంస్థలలోని బీసీలు, ఇతర ప్రగతిశీల సంఘాలు బీసీల అభివృద్ధి జరగాలంటే చట్టసభల్లో వాటా ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. ఈ పాదయాత్ర బృందంలో జాక్ వైస్ చైర్మన్లు పటేల్ వనజ, వెలుగు వనిత, ఏటిగడ్డ అరుణపటేల్, నాయకులు సింగారపు అరుణ, సూరారపు రమారెడ్డి, గడిపె విమల, బాలస్వామి, ఎర్రమల్ల శ్రీను, బుచి బాబు, చెన్న శ్రవణ్‌గౌడ్, అనంతుల రాంప్రసాద్, కొంగర నరహరి, విశ్వపతి, బత్తుల రాంనర్సయ్య, పర్వత సతీష్, కుంట విజయ్‌కుమార్, దుబ్బ కోటి, ఆంజనేయులు, పంతుల మల్లయ్య, సంజీవ పటేల్, చింతలగూరి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.. వివిధ సంఘాల నాయకులు యాదగిరి, భువనగిరి లింగన్న, వెంకట్‌యాదవ్, మల్లన్న, మల్లేష్ నేత తదితరులు పాల్గొన్నారు.




## మున్నూరు కాపు కార్పోరేషన్ ఏర్పాటు హర్షించదగిన విషయం

కొండమల్లేపల్లి,మార్చి 14 (ప్రభాతవార్త):
కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మున్నూరు కాపు నియోజకవర్గం కోఆర్డినేటర్ కోట్ల జగదీష్ పటేల్ తెలంగాణ రాష్ట్రంలో 16కులాలకు కార్పోరేషన్లు ఏర్పాటు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని అన్నారు. 16కార్పోరేషన్లు ఏర్పాటు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల సంతోష o వ్యక్తం చేశారు. ఇందిరమ్మ సూ ఫ్రూర్తితో రాష్ట్రంలో పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్నారన్నారు. 16కులాలకు కార్పోరేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆయా కులాల వారందరికి చేయూత దొరుకుతుందన్నారు. కులమత భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యం దక్కాలనే సదుద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 16కులాలకు కార్పోరేషన్ ఏర్పాటు చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ సమాజం స్వాగతిస్తుందన్నారు. కార్పోరేషన్ ఏర్పాటుకు సహకరించిన మంత్రులకు, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, నియోజకవర్గంలోని మున్నూరు కాపు నాయకులు పెద్ది శెట్టి సుధాకర్, సమదం జయరాం, పన్నాల శ్రీనివాస్, కలారి శ్రీకాంత్, గోవర్ధ శ్రీనివాస్, లోకసాని నరేందర్, వసంత్‌కుమార్, మధుకుమార్, యుగంధర్, నంద్యాల వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు.



## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో దుబ్బాక మహిళల భజన

రాజాపేట (ప్రభాతవార్త):
రాజాపేట మండల కేంద్రంలోని మహిమగల కోరిన కోరికలు తీర్చే అతి పురాతన శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో గురువారం దుబ్బాక మండల కేంద్రానికి చెందిన మహిళ సేవా భక్తులు భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తి పాటలు పాడుతూ ఆలయంలోని సకల దేవత మూర్తులకు మంగళహారతి సమర్పించి ఆలయంలో సేవలు చేశారు.



## ముఖ్యమంత్రి, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

తిరుమలగిరి, మార్చి 14, (ప్రభాతవార్త):-



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్నూర్‌కాపున కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు మంత్రిమండలి ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియచేస్తూ గురువారం రోజు తిరుమలగిరి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు సుంకర్ జనార్దన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల కులాల, మతాలకు న్యాయం చేసే విధంగా అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకెళ్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వంద రోజులలో పూర్తి చేస్తామని చెప్పి నేడు అన్ని పూర్తి చేసిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూర్ కాపు సంఘ నాయకులు, బత్తుల శ్రీనివాస్, మొగుళ్ళ జితేందర్ తుంగతుర్తి నియోజకర్గ కో ఆర్డినేటర్, పసునూరి శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ టీచర్ల ఆధ్వర్యంలో పరిక్షా సామాగ్రి పంపిణీ

తిరుమలగిరి, మార్చి 14, (ప్రభాతవార్త):-




రిటైర్డ్ టీచర్ సీనియర్ సిటిజన్ సంఘం ఆధ్వర్యంలో తాటిపాముల జి.ప.ఉ పాఠశాలలో కందుకూరి కృష్ణమాచారి సౌజన్యంతో పదవ తరగతి వాద్యార్థుల వీడ్కోలు సమావేశము, ప్రధానోపాధ్యాయులు వేముల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. విద్యార్థులకు పరీక్షల పట్ల అవగాహన కల్పించారు. రిటైర్డ్ టీచర్ నర్సయ్య, పలు సూచనలు సలహాలు అందించారు. డా. గోవర్ధన్ విద్యార్థులకు భవిష్యత్తు గురించి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమీర్ ఖాన్, కృష్ణమాచారి రిటైర్డ్ టీచర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు

కొండమల్లేపల్లి, మార్చి 14 (ప్రభాతవార్త):
ఇంటర్ ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షలు గురువారంతో ముగిశాయి. పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో పరీక్ష కేంద్రాల సీఎస్‌లు వాసురాం, రమణమ్మ, డీవోలు రాజు, పాండురంగయ్య సంతోషం వ్యక్తం చేశారు. వివిధ గ్రామాల నుంచి వచ్చి మండల కేంద్రంలో విద్యనభ్యసించిన విద్యార్థులు పరీక్ష ముగియడంతో సంతోషంగా ఇంటిబాట పట్టారు.



## బేటీ బచావో.. బేటీ పడావో

*చౌటుప్పల్, మార్చి 14 (ప్రభాతవార్త*



జిల్లా మహిళా శిశు సంక్షేమ వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో స్థానిక 4,6,7, 8, 10 అంగన్‌వాడి సెంటర్లల్లో గురువారం బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోషన్ పక్వాడ్‌లో భాగంగా గర్భిణీలకు బాలింతలకు ఏఎంసి చెకప్, వ్యాధి నిరోధక టీకాల గురించి వెయ్యి రోజుల ప్రాముఖ్యతను సూపర్‌వైజర్ శోభారాణి వివరించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట ఏసిడిపిఒ సమీరా మీర్జాన్, భార్గవి, మనిషా, అంగన్‌వాడి టీచర్లు, గర్భిణీలు, బాలింతలు తదితరులున్నారు.

## తంగడపల్లి ప్రభుత్వ పాఠశాలకు ఎన్ఆర్ఐ మయూర్‌రెడ్డి కంప్యూటర్ల బహుకరణ

*చౌటుప్పల్, మార్చి 14 (ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయమని తంగడపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.భార్గవి అన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అదించేందుకు ఎన్ఆర్ఐ బండారు మయూర్‌రెడ్డి తన సొంతంగా రూ.2 లక్షలతో సమకూర్చిన 5 కంప్యూటర్లను గురువారం ప్రధానో పాధ్యాయురాలు భార్గవికి ఆమె ప్రతినిధులు డిఎల్.రెడ్డి, మూర్తిలు అందజేశారు. కంప్యూటర్లను అందజేసిన ఎన్ఆర్ఐ మయూర్‌రెడ్డిని, డిఎల్.రెడ్డి, మూర్తిలను ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మోటె సత్తయ్య, బి.శ్రీరాములు, ఎల్.నర్సింగ్‌రావు,డి.వెంకటేశ్వర్‌రావు, ఎ.రాజేంద్ర ప్రసాద్, సిహెచ్.వెంటకయ్య, కె.నర్సింహ, కె.రవికుమార్, డి.యాదయ్య, కిరణ్‌కుమార్, పి.రమాదేవి, కె.శ్వేత, పి.మంగమ్మ, జి.శ్రీనివాస్, పి.నవీన్ తదితరులున్నారు.

## చౌటుప్పల్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం : మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు



*చౌటుప్పల్, మార్చి 14 (ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటిని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక 6,12వ వార్డుల్లో నూతనంగా చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజి కాలువ నిర్మాణ పనులను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో మౌళిక సదుపాయాలను కల్పించుకునేందుకు నిరంతరం పాటుపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో సీతారామచంద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, కౌన్సిలర్లు ఆలె నాగరాజు, తాడూరి శిరీష పరమేష్, అంతటి బాలరాజు, నాయకులు సుర్వి నర్సింహ, పందుల రాజేష్, రావుల స్వామి, గోశిక నర్సింహ, వీసం చంద్రారెడ్డి, గుర్రం పాండురంగం, బాతరాజు యాదయ్య, జానీబాయ్, వార్డు ఆఫీసర్లు మహేష్, కాలనీ వాసులు తదితరులున్నారు.

## నేషనల్ చీఫ్ లీగల్ అడ్వైజర్‌గా నర్రి స్వామి

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 14 (ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెంకు చెందిన హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమను నేషనల్ ప్రజా కాంగ్రెస్ పార్టీ నేషనల్ చీఫ్ లీగల్ అడ్వైజర్‌గా నియమిస్తూ ఆ పార్టీ ప్రసిడెంట్ శ్రీధర్ తెలిపారు. నర్రి స్వామి సామాజిక సంస్థలకు, అనేక ఉద్యమ సంఘాల నిర్మాణాలకు కీలక పాత్ర పోషించడంలో ఆయన చూపిన చొరవను పరిగణలోకి తీసుకుని నియమించినట్లు ఆయన తెలిపారు.

## కబడ్డీ ఆటను ప్రారంభించిన మంచికంటి వెంకటేశ్వర్లు

*గు(రంపోడ్, మార్చి 14, (ప్రభాతవార్త:*



మండల పరిధిలో గల పాల్వాయి గ్రామంలో శ్రీ అలివేలు మంగ పద్మావతి వెంకటేశ్వర సమేతి విగ్రహ మరియు నాభిశిల (బొడ్రాయి) మరియు గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా కబడ్డీ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎంపిపిల ఫోరం అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు పాల్వాయి గ్రామమాజీ సర్పంచ్ గట్టుపల్లి నిర్మల మణిపాల్‌రెడ్డి మరియు గ్రామ పెద్దలు యువత చాలా మంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ టోర్నమెంట్‌కు 40జట్లకు పైగా పాల్గొనడం జరిగింది. ఆటలను చూడడానికి చుట్టుప్రక్కల గ్రామాల నుండి జనాలు రావడం జరిగింది.

## పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం కావాలి : బూర

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 14 (ప్రభాతవార్త*



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని ఆ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పిలుపునిచ్చారు. నారాయణపురం మండల బిజెపి ముఖ్య నాయ కుల సమావేశం మండల పార్టీ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికలపై సమీక్షించారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు దోనూరి వీరారెడ్డి, బచ్చనగోని దేవేందర్, దూడల భిక్షం, దాసరి మల్లేశం, వనం ధనుంజయ్య, ఏరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, జక్కలి రాజు, సత్తయ్య, రఘు, భాస్కర నర్సింహ, భిక్షం, మహేందర్‌రెడ్డి, జంగయ్య తదితరులున్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్‌ల పంపిణి

*చింతపల్లి,14మార్చి,(ప్రభాతవార్త:*



మండలంలోని కుర్మేడ్ జిల్లా ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 123మంది విద్యార్థిని విద్యార్థులకు అదే పాఠశాలలో 1996-97 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ప్యాడ్‌లు,పెన్నులు,పెన్సిల్స్ అందజేసి వార్షిక పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులై 10 జిపిఏ సాధించాలని కోరారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆదపాల వాణి, స్వర్ణకుమారిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తస్లీమ్ ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు కుంబం వెంకటయ్య, గునిగంటి శ్రీను, జక్కుల జంగయ్య, రూప్ సింగ్, కొండోజు శ్రీనివాస్ చారి, లింగం,ఢిల్లి ఈశ్వరాచారి, శ్రీధర్,కొప్పుల జంగయ్య, భిక్షపతి, ఆర్.శ్రీనివాస్, ఎస్.శ్రీనివాస్, కొండల్‌రెడినడ, పర్వతరెడ్డి, మెంట శేఖర్, భవాని,రేఖ, విజయలక్ష్మి, సువర్ణ, వనజ, తదితరులు పాల్గొన్నారు.

## దైవభక్తి,ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

**నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**కట్టంగూర్, మార్చి 14.ప్రభాతవార్త** దైవ భక్తి,ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని కురుమర్తికి చెందిన మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుర్రం సైదులు వ్యవసాయక్షేత్రంలో నిర్వహించిన ఉప్పలమ్మ అమ్మవారి ఆలయంలో జరిగిన పూజల్లో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈకార్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నూక సైదులు, నాయకులు వడ్డె సైదిరెడ్డి,బీరెల్లి ప్రసాద్, పెద్ది బాలనర్సింహగౌడ్, అంతటి శ్రీను,గాదెపాక కన్నయ్య,పొడిచేటి సైదులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముదిరాజ్‌ల గంగమ్మ బోనాల పండుగ

*డిండి, మార్చి 14,(ప్రభాతవార్త*




డిండి మండల కేంద్రంలోని శివపార్వతుల ముదిరాజుల గంగమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు అమ్మవారికి కొత్త కుండలో బోనం ఒండి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పొలం శ్రీనివాస్‌ముదిరాజ్, మత్స్య సొసైటీ చైర్మన్ మేకల కాశన్న, సంఘం నాయకులు గిరమోని శ్రీను, బల్లుల ప్రేమ్‌కుమార్, పొలం మల్లేష్, సాయి బాబా, పొలం లక్ష్మణ్, గుడి రాములు, నూకం శ్రీను, పొలం ఈశ్వర్,కట్టికర్ల రామ లక్ష్మయ్య,గాయాల రాఘవేందర్, పుట్ట తిరుపతయ్య,తవిటి సుధాకర్ తరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి అనుగ్రహము పొందాలి

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్రకుమార్**

*డిండి, మార్చి 14,(ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరు వెంకటేశ్వర స్వామి అనుగ్రహము పొందాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం డిండి మండలం దాసరినేమిలిపూర్ గ్రామంలో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రజలు మంచి ఆరోగ్యంతో ఉండేలా చూడాలని తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,మునికుంట్ల వెంకట్‌రెడ్డి,మాజీ సర్పంచ్ నర్సింహారావు,రమావత్ రమేష్,కో-ఆప్షన్ సభ్యులు జహంగీర్, నరేందర్‌రెడ్డి, రాంరెడ్డి,మహేష్, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులసిరాం వడిత్య బాలు,దూడ బావోజి,గుండాల వెంకట్,తదితరులు ఉన్నారు.

# పేదలకు సొంత ఇల్లు నిర్మించి ఇవ్వడం నా చిరకాల కోరిక







- ఆరు నెలల్లో అర్హులైన పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు అందిస్తాం
- ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతాం
- హుజూర్‌నగర్‌లో ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు

**హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 14 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ప్రతి పేదవానికి సొంత ఇల్లు నిర్మించి ఇవ్వడం నా చిరకాల వాంఛ అని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం గృహనిర్మాణ, రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాదరావులతో కలిసి హుజూర్‌నగర్ పట్టణపరిధిలో ఫణిగిరి సీతారామచంద్రస్వామి గుట్టవద్ద 2,160 మోడల్ కాలనీ గృహాల ఆధునీకీకరణ, అభివృద్ధి పనులకు సంబంధించి పైలాన్ ఆవిష్కరించి అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ 2009 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రంలో గృహ నిర్మాణశాఖ మంత్రిగా ఉన్న సమయంలో 100 ఎకరాల దేవాదాయభూమిని పేదలకు సింగిల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ భూమిలో 2వేల మందికి సింగిల్ బెడ్‌రూం, మరో 2వేల మందికి ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో రాష్ట్రపతి పాలన రావడం, ఆ తర్వాత జరిగిన ఎన్నికలలో అధికారం కోల్పోవడంతో 80శాతం పూర్తయిన ఇండ్ల నిర్మాణం నిలిచిపోవడం జరిగిందన్నారు. ఒక దశాబ్దం పాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వ మంత్రులు మోసపూరిత మాటలతో కాలం వెళ్లదీసారే కానీ 20శాతం పనులు పూర్తి చేయలేకపోవడంతోపాటు పేదలకు ఒక్కరికీ కూడా ఇండ్లు ఇవ్వలేకపోయారని ఎద్దేవా చేశారు. ప్రజా ఆశీర్వాద బలంతో గెలిచి మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టగానే తన చిరకాల వాంఛ అయిన ఇండ్ల నిర్మాణం కోసం రూ.70 కోట్లు మంజూరుచేసి మళ్లీ పనులుమొదలు పెట్టామని అన్నారు. పార్టీలకతీతంగా ప్రతి పేదవానికి ఇండ్లు ఇప్పించే బాధ్యత మీ ఉత్తమ్ అన్నదే అన్నారు. హుజూర్‌నగర్‌లో అనేక అభివృద్ధి పనులు ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా చేశానని అందుకు సాక్ష్యం హుజూర్‌నగర్‌లో ఉన్న 100 పడకల ఆస్పత్రి, నియోజకవర్గంలోని రహదారులు, లిఫ్ట్‌లు, మట్టపల్లి వద్ద నిర్మించిన ఉమ్మడి రాష్ట్రాలు కలిపే బ్రిడ్జి ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో అభివృద్ధి పథకాలకు నాడు హుజూర్‌నగర్ కేంద్రం అయిందనే విషయం నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు. ప్రజల ఆశీస్సులతో ఆరు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపిగా గెలిచానని నియోజకవర్గ ప్రజల రుణం అభివృద్ధి చేసి తీర్చుకుంటానని తెలిపారు. గృహ నిర్మాణ, రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా పని చేస్తుందని తెలిపారు. 70 రోజుల్లోనే ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్లలోపు ఉచిత కరెంటు, రూ.500లకే వంటగ్యాస్, రెండు రోజుల క్రితం ప్రతి నియోజకవర్గంలో 3,500 మంది పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించిన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 17 లక్షల ఇండ్లు నిర్మించి ఇస్తే గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో లక్ష ఇండ్లు ఇవ్వలేకపోయిందని విమర్శించారు. మేం పాలకులం కాదు ప్రజా సేవ కులం అన్నారు. రాష్ట్రంలో చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించలేని చేతగాని నాటి ప్రభుత్వం పేపర్ లీకేజీలలో రికార్డు సృష్టించిందని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చిన 90రోజుల్లోనే 31వేల ఉద్యోగాలిచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే అన్నారు. టీఎస్‌పిఎస్‌సిని ప్రక్షాళన చేసి వరుసగా ఉద్యోగాల నోటిఫికేషన్ ఇస్తున్న విషయం ప్రతి యువత గమనిస్తుందన్నారు. ఇటీవల 11,056 టీచర్ పోస్ట్‌లకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. 2008 డీఎస్‌సిలో అర్హులైన వారికి త్వరలోనే టీచర్ ఉద్యోగాలు అందిస్తామన్నారు. త్వరలోనే గ్రూప్ 1, 2, 3 ఉద్యోగాల రాతపరీక్షలు నిర్వహించి నిరుద్యోగులను ఉద్యోగులుగా మార్చే భగీరథ ప్రయత్నం సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వర్షాలు సక్రమంగా కురవక కృష్ణానదిలో నీళ్లు లేక పోయిన విషయం నాటి పాలకులకు తెలిసినా కావాలనే నీళ్ల విషయంలో మోసపూరిత రాజకీయాలతో బిఆర్ఎస్ నాయకులు పబ్బం గడుపుకుంటున్నారని రైతులు, ప్రజలు దీనిని గమనించాలన్నారు. యాదాద్రి భద్రాద్రి పవర్‌ప్లాంట్లలో అవినీతి సొమ్ముతో నాటి బిఆర్ఎస్ మంత్రులు సొమ్ము కూడబెట్టుకున్నారని విమర్శించారు. ధరణి పోర్టల్‌తో తమ తొత్తులకు వందలాది ఎకరాలు దొంగచాటుగా కట్టబెట్టి వేల కోట్ల రూపాయలు దండుకున్నారని విమర్శించారు. త్వరలో పేద లందరికీ కొత్త రేషన్‌కార్డులు అందిస్తామని, రాష్ట్రంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నాటి సిఎం వైస్ రాజశేఖర్‌రెడ్డి ఇచ్చిన మాదిరిగా నేటి సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అందిస్తామన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాదరావు మాట్లాడుతూ అవినీతి బిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడి ప్రజలు మనసూర్తిగా కోరుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర స్పీకర్‌గా నియమించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజల అదృష్టం అభివృద్ధిని పరుగులు పెట్టించే మంత్రి ఉత్తమ్, ఆయన సతీమణి ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిలు ఉండటం అన్నారు. గత ప్రభుత్వం అప్పులుచేసి రాష్ట్రాన్ని అప్పగించినా మొక్కవోని ధైర్యంతో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడం కోసం ప్రజా ప్రభుత్వం అయిన కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రజలందరి దీవెనతో ఈ ప్రభుత్వం 15ఏళ్లు పరిపాలన చేయాలని ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. అంతకుముందు హుజూర్‌నగర్, కోదాడ ఆటో డ్రైవర్లకు దక్షత ఫౌండేషన్ ద్వారా ఇనూ్సరెన్స్ సౌకర్యం కల్పించి వారికి ఇన్సూరెన్స్ పత్రాలు మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాదరావులు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు గజమాలతో మంత్రులను, స్పీకర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు, హౌసింగ్ ఎస్ఈ రవీంద్రరావు, ఎస్‌పి రాహుల్ హెగ్డే, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, ఎంపిపి గూడెపు శ్రీనివాస్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# రైతులకు రైతే మార్గదర్శకం

- ఆదర్శ రైతులకు త్వరలో మోక్షం
- దివంగత మాజీ సీఎం డా.వై.ఎస్ ప్రవేశపెట్టిన బృహత్తర కార్యం
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్వీర్యం
- పునఃప్రారంభించేందుకు ప్రభుత్వం కసరత్తులు
- రైతులలో నూతనోత్సాహం



**మోత్కూరు, ప్రభాతవార్త :** దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హయంలో 2017 సంవత్సరంలో 250 మంది రైతులకు ఒక ఆదర్శ రైతును నియమించి అగ్రికల్చర్‌పైన వరి పంటలపై, పత్తి, కంది తదితర సాగు పంటలపై సలహాలు ఇస్తూ భూసార పరీక్షలు నిర్వహించి ఎప్పటికప్పుడు రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఆదర్శ రైతు వ్యవస్థను నెలకొల్పారు. అందుకు తగ్గట్టుగానే ఆదర్శ రైతులు రైతులకు చేదోడు వాదోడుగా ఉంటూ దళారుల చేతుల్లో రైతులు మోసపోకుండా వారికి ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు ఇస్తూ ఉండేవారు. అంతేకాకుండా నకిలీ విత్తనాలు, నకిలీ ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్‌పై కూడా రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేవారు. అలాంటి మంచి వ్యవస్థను టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేవలం కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకతతో ఆదర్శ రైతు వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ రాష్ట్రంలో ఉన్న 16వేల మంది ఆదర్శ రైతులను తొలగించారు. ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సీడీలను బీఆర్ఎస్ ప్రభుత్వం సంపూర్ణంగా తొలగించింది. అంతేకాకుండా రైతులకు డ్రిప్పులు, పైపులైన్‌లు, తైవాన్ స్ప్రే పంపులను, చేతిపంపులను 50 శాతం సబ్సీడీతో ట్రాక్టర్‌లు, కల్టివేటర్‌లను ఆఫ్ వీల్స్, ఫుల్ వీల్స్‌లను, రోటివేటర్లను వ్యవసాయ పరికరాలను సబ్సీడీపై అందించినప్పుడు ఆదర్శ రైతలు ద్వారా డీడీలను కట్టించి వారి ద్వారా పంపిణీ చేసేవారు. ప్రకృతి వైపరీత్యాలతో అకాల వర్షాలు కురిసినప్పుడు పంట నష్టాలు జరిగినప్పుడు పండ్ల తోటలకు నష్టం జరిగినప్పుడు ఆదర్శ రైతుల ద్వారా అంచనా వేసి రైతుల సమస్యలు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారులకు చేరవేస్తూ వ్యవసాయ అధికారులకు రైతులకు అనుసంధానంగా మాజీ ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆదర్శ రైతు వ్యవస్థను తీసుకు వచ్చి ఎనలేని ఎంతో మేలు చేశారు. అలాంటి వ్యవస్థను టీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు సబ్సీడీలపై ఇచ్చే పరికరాలను పూర్తిగా నిర్వీర్యం చేసి ఓట్ల కోసం రైతు బంధు లాంటి పథకంతో అత్యధికంగా బడా బాబులకు, రియల్ ఎస్టేట్ వాళ్ళకు, ఆర్థికంగా ఉన్న వారికే రైతు బంధు పథకానికి ఎక్కువగా లబ్ధి చేకూరే విధంగా చేసింది. రైతులను మేలుకొలిపే ఆదర్శ రైతు వ్యవస్థను పునరుద్ధరించాలని గత కొద్ది రోజుల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆదర్శ రైతులు మండలాల వారీగా, జిల్లాల వారీగా వ్యవసాయ, రోడ్ల, భవనాల శాఖ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. ఆదర్శ రైతు వ్యవస్థను మరలా పునఃప్రారంభించేందుకు కృషి చేయాల్సిందిగా కోరడంతో సానుకూలంగా మంత్రులు స్పందించారు. రాష్ట్ర క్యాబినెట్‌లో ఆదర్శ రైతు వ్యవస్థను పునర్వ్యవస్థీకరించి రైతులకు మేలు చేసేటటువంటి ఆదర్శరైతు వ్యవస్థను పునఃరుద్ధరిస్తామని తెలియజేసినట్లు రైతులకు హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రివర్గంలో చర్చించి రాష్ట్ర ముఖ్యమంత్రిచే ఆదర్శరైతు వ్యవస్థను పునఃరుద్ధరిస్తున్నట్లు ప్రకటించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆదర్శ రైతు వ్యవస్థ పట్ల రైతులలో మంచి అవగాహన కూడా ఉంది. ఈ వ్యవస్థతో రైతులకు అనుసంధానం చేసే విధంగా ఆదర్శ రైతుల పనితీరుపై రైతులతో నూతన ఉత్తేజం వస్తుందని పలువురు విశ్లేషకులు అంటున్నారు. డా.స్వామినాథన్ కమిషన్‌లో ఆదర్శ రైతు వ్యవస్థపై మంచి అభిప్రాయం ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం అలాంటి చర్య తీసుకున్న యెడల రైతులకు మేలు చేసినట్లు అవుతుందని పలువురు వ్యవసాయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# తమ్మిశెట్టి ఈశ్వరమ్మ సేవలు మరువలేనివి

**- టిడిపి హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్ మండవ వెంకటేశ్వర్లుగౌడ్**

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 14 ప్రభాతవార్త*

తెలుగుదేశం పార్టీ మహిళ నాయకురాలు, వడ్డెర సంఘం నాయకురాలు తమ్మిశెట్టి ఈశ్వరమ్మ సేవలు మరువలేనివని తెలుగుదేశం పార్టీ నల్లగొండ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి, హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ మండవ వెంకటేశ్వర్లుగౌడ్ అన్నారు. గురువారం తమ్మిశెట్టి ఈశ్వరమ్మ మొదటి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈశ్వరమ్మ కుటుంబ ఉన్నతికి తోడ్పాటునందిస్తూ సమాజంలో వివిధ సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శప్రాయురాలిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్మగాని వెంకటేశ్వర్లుగౌడ్, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల



రోషపతి, హుజూర్‌నగర్ మండలపార్టీ అధ్యక్షులు కష్టాల కనకరత్నం, బిసిసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వంశీ, మేళ్లచెరువు మండలపార్టీ అధ్యక్షులు భూక్య బాలాజీనాయక్, చింతలపాలెం మండలపార్టీ అధ్యక్షులు మేకల రామా రావుయాదవ్ తదితరులుపాల్గొ న్నారు.

# స్వపరిపాలన దినోత్సవం

*వలిగొండ ప్రభాతవార్త:*

మండలంలోని టెకులసోమారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం వేడుకలు సమావేశాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా అవతారమెత్తి ఆకర్షనీయంగా ప్రదర్శించారు. అనంతరం వీడుకోలు సమావేశం ఏర్పాటు చేయగా ఇంతకాలం కలిసిమెలిసి చదువుకొని ఉండి విడిపోవడంతో కొంతమంది విద్యార్థులు శోకసముద్రంలో మునిగిపోయారు. తిరిగి ఎప్పుడు కలుస్తామోనని ఆలింగనం చేసుకొని, ఫోన్ నెంబర్లు తీసుకొని టాటా బాయ్ బాయ్ అంటూ విడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు



రమాదేవి, ఉపాధ్యాయులు టి.శేఖర్ రెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు, కే.ప్రభాకర్, పి.శ్రీదేవి, అనురాధ, మోహన్‌రెడ్డి, వాసంతి, చండిదాస్, పీ.వెంకటేశం, వీ.సునీత, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జకారియన్ స్కూల్‌లో వీడ్కోలు సమావేశం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలంలోని జాల గ్రామంలోని సెయింట్ జకార్యస్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పదోవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాఠశాల కరస్పాండెంట్ బిషప్ జాన్ గొల్లపల్లి, డైరెక్టర్ తిమోతీ జాన్ గొల్లపల్లిలు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత 10 జిపిఏ సాధించేందుకు నిర్దేశిత ప్రణాళికలను అనుసరించాలని అన్నారు. పది ఫలితాలు విద్యార్థి భవితను దిశా నిర్దేశం చేస్తాయని, విద్యార్థి సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయని అన్నారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు సంయుక్తంగా మాట్లాడుతూ.. లక్ష్యం సాధించడానికి ఏకాగ్రత అవసరమని, ఇష్టపడి చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్స్,



స్కేల్ బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు భగత్ సింగ్, యాకూబ్, బాలచందర్, శ్రీను, కృష్ణబాయి, ఉపేంద్ర, శ్రీనివాసులు, రాధిక, సహని, కళ్యాణి, శైలజ, భాగ్యలత, అశోక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన జడ్పీటీసీ సరస్వతమ్మ

*కొండమల్లేపల్లి, మార్చి 14 ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు భారీ ఎత్తున హైదరాబాద్‌లోని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ఇంటి వద్ద కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొండమల్లేపల్లి జడ్పీటీసీ పసునూరి సరస్వతమ్మ, తనయులు పసునూరి వెంకటేశ్వర్‌రెడ్డి, పసునూరి యుగేందర్‌రెడ్డి, కొలుముంతల్‌పహాడ్ మాజీ ఎంపీటీసీ మాడుగుల యాదగిరిలు తన అనుచర వర్గంతో గురువారం హైదరాబాద్‌లో మాజీ సీఎల్పీ నేత మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, స్థానిక ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ కొండమల్లేపల్లి మేజర్ గ్రామపంచాయతీ కావడంతో అభివృద్ధి కోసమే తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. స్థానిక ఎంపీటీసీ వాస్కుల తిరుపతమ్మ కాశయ్య, వార్డు సభ్యులు ఎలిమినేటి సాయి, జనార్ధన్, తోటపల్లి కృష్ణ తదితరులు కాంగ్రెస్ తీర్థం



పుచ్చుకునానరు. త్వరలో పట్టణానికి చెందిన మరి కొంతమంది టీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ కార్యక్రమంలో కుందూరు రఘువీర్‌రెడ్డి, కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, దూదిపాల శ్రీధర్‌రెడ్డి, ఎంఎ సిరాజ్‌ఖాన్, బొడ్డుపల్లి శంకర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## మూర్తిజ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి**

*నూతనకల్,14మార్చి,ప్రభాతవార్త:*

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు యాకూబ్ తల్లి మూర్తిజ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మూర్తిజ మృతదేహానికి పార్టీ కండువాను కప్పి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి,ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలనుండి పార్టీకి తన విలువైన సమాయాన్ని వెచ్చించి పార్టీ అభివృద్ధికోసం పాటుపడ్డారని కొనియాడారు.ఈ సందర్భంగా తుంగతుర్తి మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి,మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ వెంకన్న, ఎంపిటిసి2 పన్నాల రమా మల్లారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డుపల్లి అంజయ్య మైనార్టీ నాయకుల జహంగీర్, అబ్బాస్,ఫజిహుల్లా,జూలూరు కేశవాచారి, బంటు బద్రి, శ్రీకాంత్,నెల్లుట్ల మహేష్,తదితరులు ఉన్నారు.



## ఘనంగా సాయినాధుని పల్లకీ సేవ ఉత్సవం

*మేళ్లచెరువు మార్చి 14 ప్రభాతవార్త*

స్థానిక శ్రీషిర్డి సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవఉత్సవం, హారతులు, పంచామృత అభిషేకములు, అన్నప్రసాదవితరణ, దైవనామ స్మరణ, భజనలు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 14 ప్రభాతవార్త*



విద్యార్థులు చిన్ననాటి నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని తద్వారా భవిష్యత్‌లో వారు ఎంచుకున్న రంగంలో రాణించగలరని ప్రధానోపాధ్యాయులు మాబాష అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని గోవిందాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వేషధారణతో చక్కగా పాఠాలు బోధించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయుడు గొట్టె శ్రీనివాస్, ఆర్.శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.

## నమిల ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు


*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం నమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం గురువారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల్లో పాటించాల్సిన మెలుకవలు, సూచనలను గురించి వివరించారు. అనంతరం సబ్జెక్టు ఉపాధ్యాయులు వారి వారి విషయాల గురించి పరీక్షల్లో ప్రశ్నలకు జవాబులు రాసే పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. తొమ్మిదవ తరగతి పదవ తరగతి విద్యార్థులు పాఠశాల అధ్యాపక బృందాన్ని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భారతి, ప్రసూన, బుగ్గారెడ్డి, శ్రీమతి, హసనొద్దీన్, మల్లేషలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*మోతె,14మార్చి,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని కూడలి ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ఒక్కరోజు ఉపాద్యాయులుగా తమ బాధ్యతలను నిర్వర్తించారు.విద్యార్థులను క్రమశిక్షణతో ఉంచుతూ పాఠ్యాంశాలు బోధిస్తూ ఉపాద్యాయ కర్తవ్యాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులుగా మోక్షిత,డిఈవోగా సందీప్,ఎంఈవోగా విగ్నేష్,కాంప్లెక్స్ ప్రధానోపాద్యాయులుగా ఉదయ్,పిఈటిగా నరేందర్, ఉపాద్యాయులుగా మోక్షిత,రఘు,సురేష్, యోచ న,రేణ వ్యవప రించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు సత్యానా రాయణ ,ఉపాద్యాయులు నాగమణి,రమేష్ రేఖాదేవి,శంకర్,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.